epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM
సంపుటి: 18 | సంచిక: 358 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 17 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

## ఉత్తరాఖండ్‌లో మరోసారి
# క్లౌడ్ బరస్ట్
### మెరుపు వరదలతో ఇళ్లు, రోడ్లు ధ్వంసం




హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు
కొండచరియలు విరిగిపడి హిమాచల్‌లో ముగ్గురు దుర్మరణం
వరద నీటిలో కొట్టుకుపోయిన 20కి పైగా బస్సులు, వాహనాలు
ధ్వంసమైన రోడ్లు, ఇళ్లు, దుకాణాలు.. అస్తవ్యస్తమైన జనజీవనం
సీఎంలతో మాట్లాడిన ప్రధాని మోదీ, అమిత్ షా..
ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రులు

ఉత్తర భారతంలోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను క్లౌడ్ బరస్ట్ వణికించింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు ఈ రెండు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ ప్రకృతి బీభత్సానికి హిమాచల్ ప్రదేశ్‌లో ముగ్గురు మృతి చెందగా, రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఆస్తి నష్టం సంభవించింది. వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించి, జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. 4

## ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో
# ఈడీ దూకుడు

సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఈడీ సమన్లు 2





అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయండి

## సౌర విద్యుత్‌ను
# ప్రోత్సహించాలి

### విద్యుత్ అవసరాలకు కొత్త డిస్కం ఏర్పాటు
### ఇంధన శాఖ అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్16:** రాష్ట్రంలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంధన శాఖ అధికారులకు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇంధన శాఖపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు కొండారెడ్డిపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మోడల్ సోలార్ రూఫ్ టాప్ విలేజ్ పనుల వివరాలను తెలియజేశారు. ఇందిరా సోలార్ గిరి జల వికాసం ద్వారా రైతులకు సోలార్ పంప్ సెట్లను అందించాలని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ పంపుసెట్లకు కంటైనర్ బేస్డ్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా మహిళా రైతులకు సోలార్ విద్యుత్ తో పాటు వారికి

మిగతా 2 లో

## నేడు ప్రజాపాలన దినోత్సవం

పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సీఎం



## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన 02



## రెండు నెలల్లో ఫైళ్లన్నీ ఆన్‌లైన్

ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం
రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే
రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి
జనవరి నుంచి ఉద్యోగులు స్వచ్ఛాంద్రప్రదేశ్
రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు.

**అమరావతి:** ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ– ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ

మిగతా 5 లో

## పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటన

24 నుంచి 2 వరకు స్కూళ్లకు సెలవులు



.. వివరాలు 2లో

## వివేకా హత్య కేసులో మళ్లీ దర్యాప్తు

సీబీఐకి సుప్రీం ధర్మాసనం అనుమతి
ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలుకు సునీతకు ఆదేశం



.. వివరాలు 2లో

## పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు



గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు
వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు
మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన 4లో

## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష 02



# ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

**న్యూఢిల్లీ :** మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

### బాలికపై అత్యాచారం కేసులో కామంధుడికి 24 ఏళ్ల జైలు

**నల్లగొండ,సెప్టెంబర్16 :** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా వారిపై అఘాయిత్యాలు మాత్ర ఆగడం లేదు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొందరు కామాంధులు రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు ఒడిగడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆడవారు ఒంటరిగా కనిపిస్తే చాలు అత్యాచారాలకు పాల్పడుతన్నారు. విచక్షణ మరచి దారుణాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్గొండ పోక్సో న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. 2023 సంవత్సరం మార్చి నెలలో అన్నెపర్తి గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య అనే 60 ఏళ్ల వ్యక్తి, 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నల్లగొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అయితే తాజాగా విచారణ ముగియడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఊషయ్యకు 24 ఏళ్ల కారాగార శిక్ష, రూ. 40 వేల జరిమానా విధిస్తూ.. కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. పోక్సో కోర్టు తీర్పుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

## పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

### ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం



**హైదరాబాద్ :** తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు- పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్ఎంఆర్ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

## కళ్లు తిరిగి పడిపోయిన మధుయాష్కీ

**హైదరాబాద్,సెప్టెంబర్16 :** కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ అస్వస్థతకు గురయ్యారు. సెక్రటేరియట్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలవడానికి వెళ్లిన ఆయన ఉన్నట్టుండి ఛాంబర్‌లో కళ్ళు తిరిగి పడిపోయారు. వెంటనే అప్రమత్తమైన మంత్రి శ్రీధర్ బాబు సిబ్బందిని అలర్ట్ చేశారు. హుటాహుటినా మధు యాష్కీనీ చికిత్స నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## తెలంగాణ బతుకమ్మపై షార్ట్ ఫిల్మ్ పోటీలు

### పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజు




**హైదరాబాద్ :** తెలంగాణలో బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుసూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని దిల్ రాజు సూచించారు. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను దిల్‌రాజు మంగళవారం విడుదల చేశారు. పోటీ-లో ఎంపికై-న షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు- బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.

# సౌర విద్యుత్‌ను ప్రోత్సహించాలి

మొదటి పేజీ తరువాయి

ఆదాయం అందించేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, భవనాలను సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ భవనాలు, పాఠశాలల సమాచారాన్ని అధికారులు సమావేశంలో వివరించారు. పునరుత్పాదక విద్యుత్ తయారీలో వీలైనంత ఎక్కువ పెట్టుబడులను ఆహ్వానించాలని, అందుకు అవసరమైన ప్రణాళికలతో పాటు, బడ్జెట్ అంచనాలను రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు.



### నేడు ప్రజాపాలన దినోత్సవం

#### పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఎగురేయనున్న సీఎం

తెలంగాణ విమోజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ బుధవారం నాడు ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లా ఇంచార్జీ మంత్రి జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. సిఎం రేవంత్ రెడ్డి సైతం 17వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయనున్నారు. పబ్లిక్ గార్డెన్ జరిగే కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశం ఇస్తారు. డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క ఆయన సొంత జిల్లా ఖమ్మంలో జెండా ఆవిష్కరించనుండగా మంత్రులు వివేక్ మెదక్ జిల్లాలో, కొండా సురేఖ, వరంగల్‌లో, అడ్లూరి లక్ష్మణ్, కరీంనగర్‌లో, భద్రాద్రి కొత్తగూడెం తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్ జూపల్లి కృష్ణారావు, ములుగు సీతక్క, రంగారెడ్డిలో శ్రీధర్‌బాబు, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ తదితరులు జెండా ఎగురేయనున్నారు. సెప్టెంబర్ 17వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తోంది.

# తెలంగాణ రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

మొదటి పేజీ తరువాయి

అభినందిస్తున్నానని పేర్కొన్నారు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ఎ÷-లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ఎ÷-లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో



పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేంద్రప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ.పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్‌గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ- కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బి÷-డ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మొదటి పేజీ తరువాయి



మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

**హైదరాబాద్,సెప్టెంబర్16 :** జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసిబి సోదాలు

**హైదరాబాద్,సెప్టెంబర్16 :** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు- ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్‌కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అంబేద్కర్‌కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్‌హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

# విమోచనపై మాటమార్చిన నేతలు

- తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం
- బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

# పేదరికంలో ఉన్న పిల్లలే బలిపశువులు

- మానవ అక్రమ రవాణాకు బలవుతున్న బాల్యం
- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** పేదరికంలో జీవిస్తున్న, బలమైన కుటుంబ నిర్మాణం లేని, తక్కువ విద్య ఉన్న దిగువ సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని ముఠాలు మానవ అక్రమ రవాణా చేసి వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో మానవ అక్రమ రవాణా సమాజంలో అత్యంత దుర్బల వర్గాల వారిపై ప్రభావం చూపుతుందన్నారు. బాధితుల్లో సగానికి పైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్‌లో ఉన్నారని, వారంతా వారు ఇటుక బట్టీలు, గృహ నిర్మాణం, ప్రాజెక్టు పనులు, బహుళ అంతస్తులలో పనులు, వస్త్ర కర్మాగారాలు, వ్యవసాయం లేదా రాతి గనులలో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి మీడియా ప్రతినిధులు రిపోర్టింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వారంతా దళారుల చేత మోసగించినవారై అన్నారు. దళారులు వారికి కూలి పని కల్పిస్తామని ముందుగానే అత్యధిక డబ్బులు ఆశ చూపి వడ్డీ ద్వారా అప్పులు సమకూర్చి వారి జీవితాలను, వారి కుటు-ంబాలను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. వీరిని ఆయా యజమానులు మనుషులలాగా కాకుండా కేవలం వస్తువులుగా చూస్తూ, ఇసడించుకుని తక్కువ స్థాయి వ్యక్తులుగా ముద్రవేసి వారి జీవితాలను చెరిపెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా కొన్ని కుటు-ంబాలు తరతరాలుగా బంధించబడిన శ్రమను అనుభవిస్తాయని వారికి విముక్తి కలిగేలా చూడాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. మరణించిన కార్మికుల అప్పులు వారి పిల్లలు, తోబుట్టు-వులు, తల్లిదండ్రులకు బదిలీ చేసి ఇంకా వేదిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. గృహ పని మరియు నిర్మాణం వంటి తక్కువ నైపుణ్యం కలిగిన రంగాలలో పని కోరుకునే భారతీయ వలసదారులు వివిధ దేశాలకు వలసల పేరుతో కార్మికులు అక్రమ రవాణాలో చిక్కుకుంటు-న్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ఎన్జీవోల బృందం మానవ అక్రమ రవాణా నేరాలకు సంబంధించిన దర్యాప్తు ఆధారాలను సేకరించడం, ప్రాణాలతో బయటపడిన వారిని విడిపించడం, అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడంలో పోలీసులకు సహకారం అందించి బాధితులకు తగు న్యాయం చేసేలా కృషి చేస్తోందని ఆ బృందం సభ్యులు ఈ శిక్షణలో బోధించారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, ఒఃః మీడియా కమ్యూనికేషన్స్ అధిపతి ప్రియా అబ్రహాం, ఐజెఎస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# త్వరలో మహిళా పాలసీ ప్రకటిస్తాం

- సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది
- మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
- సవాళ్లు ఉన్నా..విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
- మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
- సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ




**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు . సీతక్క, కొండా సురేఖ లు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. మంగళవారం డా బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు

## పాక్‌తో క్రికెట్ ఆడడంపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్16 :** భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దు-రహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

# విమోచన కాదు.. విలీనమే

## సెప్టెంబర్ 17పై నారాయణ వివరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినమేనని.. విముక్తి దినం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. కానీ భాజపా వారు దీన్ని ముస్లింలపై సాధించిన విజయంగా చూపడానికి విముక్తి దినంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నారాయణ విలేకర్లతో మాట్లాడారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధపోరాటంలో నాలుగున్నర వేల మంది చనిపోయారని చెప్పారు. కమ్యూనిస్టుల త్యాగాలను తక్కువచేసి చూపే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పటేల్‌ను ఉపయోగించుకొని కమ్యూనిస్టుల ఉద్యమాన్ని తక్కువగా చూపించే కుట్రను అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సెప్టెంబరు 11న తెలంగాణ సాయుధపోరాటం ప్రారంభమైన తరుణంలో నిజాం నవాబు సెప్టెంబరు 17న విధిలేక కేంద్రానికి లొంగిపోయారని పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా ఆనాడు విలీనం జరిగిందన్నారు. అందుకే దాన్ని తాము విలీనదినంగానే ప్రకటిస్తున్నామని నారాయణ చెప్పారు. దీనిని చిలువలు పలువలుగా చేసి బిజెపి రాజకీయ లబ్ది కోసం పాకులాడుతోందన్నారు. కమ్యూనిస్టులు ఆనాడు చూపిన తెగువ మరువలేనిదన్నారు. భారత్‌లో నిజాం యూనియన్ విలీనం అయ్యిందన్నది వాస్తవమని నారాయణ అన్నారు.

# కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్థికసాయం

## సీఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సీఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.

# అంధ విద్యార్థులకు సంగీత పరికరాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం




# విమోచనమంటేనే పాలకుల్లో వణుకు!

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపి రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా.. వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికంగా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్‌లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం – రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్ర మైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించింది. నిజానికి రాజకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా చేశారే తప్ప చరిత్రగా లిఖించలేదు. బ్రిటిషర్లు, అంతుకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణం కాగలదు. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరాన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచి పోగలం. బైరాన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృతరూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తే నిజాం, రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడిన చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాల్సి ఉంది. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియపరచాలి. తెలంగాణచరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటల గురించి తెలియాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటలను ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు దక్కుతుంది.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

- వరదలతో ఇళ్లు,రోడ్లు ధ్వంసం



**డెహ్రాడూన్, సెప్టెంబర్ 16 :** ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాదూన్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రూడూన్‌లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్‌డిఆర్ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు– విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 – 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్‌లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్‌లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.

# 'ఐస్‌క్రీమ్' పేరును మార్చేసిన ఘనుడు

## 'ఎసుకిమో'గా మార్చిన ఉత్తర కొరియా అధినేత కిమ్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా..అన్నది సామెత. ఉత్తర కొరియా ఇందుకు అతీతంకాదు. ఎందుకంటే ఇక్కడి నయింత ఏది చెబితే అదే జరుగుతుంది. జరిగి తీరాలి కూడా. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు ఎందుకో ఐస్ క్రీమ్ మీద కోపం వచ్చింది. వెంటనే ఓ నిర్ణయం తీసుకొన్నారు. ఏకంగా దాని పేరునే మార్చేశారు. సాంస్కృతిక నియంత్రణ కోసం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అక్కడి ప్రభుత్వం చెబుతోంది. అంతేకాదు.. పనిలోపనిగా మరికొన్ని ఫేమస్ పదార్థాల పేర్లను కూడా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా 'ఐస్‌క్రీమ్' అనేది ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే పేరు. కానీ, ఉత్తరకొరియా అధినేత మాత్రం ఈ పేరు వల్ల విదేశీ ప్రభావం ప్రజలపై పడుతుందని అనుమానించారు. దీంతో ఉత్తరకొరియా భాషలో 'ఎసుకిమో'గా మార్చేశారు. లేకపోతే ఇయోరియెంబోసెంగిగా పిలవాలని మినహాయింపు ఇచ్చారు. వీటికి 'ఐసు మిఠాయి' అని అర్థం. ఈ విషయాన్ని డెయిలీ ఎన్‌కే పత్రిక పేర్కొంది. దక్షిణ కొరియా, పశ్చిమదేశాల పదాలను దేశ భాష నుంచి తొలగించడమే దీని లక్ష్యంగా వెల్లడించింది. ప్రస్తుతం ఉత్తరకొరియాలోని టూర్ గైడ్లకు వాన్సన్ సహా పలు ప్రదేశాల్లో మూడు నెలల శిక్షణ ప్రారంభించింది. దానిలోభాగంగా విదేశీ పర్యాటకులతో మాట్లాడే సమయంలో కూడా ఎటువంటి ఇంగ్లిష్ పదాలు రాకుండా ఎలా జాగ్రత్త తీసుకోవాలో వెల్లడించారు. అయితే విదేశీ పర్యాటకులతో అలా ఎలా మాట్లాడతామంటూ వారు తలలు పట్టుకొంటున్నారు. కిమ్ చెప్పాక చేయడం మినహా మరో ఆప్షన్ లేకపోవడంతో.. శిక్షణలకు హాజరవుతున్నారు. సాధారణంగా ఆర్కిటిక్, అలాస్కా, కెనడా, గ్రీన్‌ల్యాండ్, సైబీరియాల్లో ఎస్కిమో అనే జాతి ఉందని మనకు తెలుసు. తాజాగా 'ఎసుకిమో' పదం కూడా దానిని పోలి ఉండటంతో గందరగోళం నెలకొంది.మరికొన్ని పదార్థాల పేర్లలో కూడా మార్పులు.. హామ్‌బర్గ్ పేరును కూడా కిమ్ మార్చేశారు. దీనిని డాజిన్–గోగి గియోపాంగ్‌గా పిలవాలని ఆదేశించారు. గ్రౌండ్ బీఫ్‌తో రెండు బ్రెడ్లు అని అర్థం. కారియోకి మెషిన్ల పేరును కూడా ఉత్తరకొరియా నియంత మార్చేశారు. పర్యాటకులు తమ దేశంలో ఉన్నప్పుడు వారు దక్షిణ కొరియా పదాలు వాడకుండా నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇటీవల కంగ్వాన్ ప్రావిన్స్‌లోని బీచ్ వద్ద వాన్సన్ అనే విలాసవంతమైన రిసార్ట్ హబ్‌ను అభివృద్ధి చేశారు. దీని అధికారి ఒకరు మాట్లాడుతూ విదేశీ ప్రభావం నుంచి ఉత్తర కొరియా వాసులను రక్షిస్తూ టూరిజాన్ని ప్రమోట్ చేయడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. గైడ్లకు ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 21న మొదలైంది. దీనిని ఆ దేశ వర్కర్స్ పార్టీ క్యాడర్ డిపార్ట్‌మెంట్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తోంది. వాన్సన్ అంతర్జాతీయ టూరిజమ్ హబ్‌గా మారుతుందని కిమ్ భావిస్తున్నారు.

# రెండోసారి కరిస్తే కుక్కకు జీవితఖైదు

## యూపీ ప్రభుత్వం నిర్ణయం

**లక్నో, సెప్టెంబర్ 16 :** శునకాలు కరిస్తే శిక్ష విధిస్తూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విచిత్ర నిర్ణయం తీసుకుంది. ఎలాంటి రెచ్చగొట్టుడు లేకుండా వీధి కుక్కలు మనుషుల్ని ఒకసారి కరిస్తే దానికి 10 రోజుల పాటు జంతు కేంద్రానికి తరలించే శిక్ష విధిస్తారు. అదే రెండుసార్లు కనుక కరిస్తే ఇక దాని జీవిత కాలమంతా జంతు కేంద్రంలోనే గడపాలి. ఇది ఒక విధంగా మనుషులకు విధించే జీవిత ఖైదు లాంటిది. అయితే దానిని దత్తత తీసుకోవడానికి అంగీకరించి, ఇక ముందు దానిని వీధిలోకి విడిచిపెట్టమంటూ ఎవరైనా అఫిడవిట్ ఇస్తే శిక్ష విధించకుండా వారికి అప్పగిస్తారు. వీధి కుక్కల ఆగడాల నివారణకు యూపీ ప్రిన్సిపల్ సెక్రటరీ అమృత్ అభిజత్ అన్ని పట్టణ, గ్రామీణ పౌర సంస్థలకు ఈ మేరకు ఈ నెల 10న ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా వ్యక్తి కుక్క కాటుకు గురై యాంటీ రేబిస్ వ్యాక్సిన్ కోసం వస్తే ఆ ఘటనను నమోదు చేసుకున్న అధికారులు ఆ వ్యక్తిని కరిచిన కుక్కను గుర్తించి మొదటి తప్పుగా 10 రోజుల శిక్ష విధిస్తారు. ఆ 10 రోజులు దాని ప్రవర్తనను గమనిస్తారు. తర్వాత దానికి మైక్రోచిప్ అమర్చి దాని కదలికలను నమోదు చేస్తారని ప్రయాగ్ రాజ్ వెటర్నరీ అధికారి బిజయ్ అమృత్ రాజ్ తెలిపారు. అదే కుక్క మరోసారి మనిషిని కరిస్తే ఇక దానికి జీవిత శిక్ష తప్పదని చెప్పారు. ఒక వేళ ఆ కుక్కను దత్తత తీసుకున్న వ్యక్తి దానిని వీధిలోకి విడిచిపెడితే ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.

# అంగప్రదక్షిణం బుకింగ్‌లో మార్పులు

## లక్కీడిప్ విధానం తీసుకొచ్చిన టిటిడి

**తిరుమల, సెప్టెంబర్ 16:** అంగప్రదక్షిణ టోకెన్ల కేటాయింపు విధానంలో టిటిడి మార్పులు చేపట్టింది. లక్కీడిప్ ద్వారాఎన్నికైన వారిక మాత్రమే టోకెన్లు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న ఫస్ట్ కమ్ ఫస్ట్ స్థానంలో.. లక్కీ డిప్ విధానాన్ని అమలు చేయనున్నారు. టోకెన్లు 3 నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో లక్కీడిప్ సిస్టమ్ ద్వారా విడుదలవుతాయి. డిసెంబరు నెలకు సంబంధించిన అంగ ప్రదక్షిణ టోకెన్ల కోసం సెప్టెంబరు 18 నుంచి 20వ తేదీ వరకు లక్కీడిప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. లక్కీడిప్ ద్వారా ఎంపికైన భక్తులకు ఈ టోకెన్లు కేటాయిస్తారు. శుక్రవారాలు మినహా ప్రతిరోజు 750 టోకెన్లు, శనివారాల్లో 500 టోకెన్లు జారీ చేయనున్నట్టు– తితిదే తెలిపింది. భక్తులు తిరిగి ఈ సేవ పొందేందుకు గడువు 90 రోజులకు బదులు 180 రోజులుగా నిర్ణయించారు. ఈ మార్పును గమనించి అంగప్రదక్షిణ టోకెన్లు బుక్ చేసుకోవాలని భక్తులకు తితిదే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు


- గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు
- వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు
- మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్–1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు. ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్–1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్–1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు. అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. గ్రూప్–1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని, కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనో వేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్–1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్–1ను రాజకీయం చేస్తున్నారు. రాత్రీపగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వస్తే గ్రూప్–1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా నిరాధార ఆరోపణలు చేయడమేంటని 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి వాపోయాడు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో తీరుగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# రెండు నెలల్లో ఫైళ్లన్నీ ఆన్‌లైన్

మొదటి పేజీ తరువాయి



జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## 15శాతం వృద్ధిరేటును రాబట్టేలా చర్యలు

### గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం

### కలెక్టర్ల సదస్సు ముగింపులో చంద్రబాబు

**అమరావతి :** కొన్ని జిల్లాల్లో వృద్ధి చాలా బాగుంది.. కొన్ని జిల్లాల్లో వృద్ధి లేదని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ వృద్ధిపై అందరూ దృష్టి పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. సీజీఆర్ 13.49శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కలెక్టర్ల సదస్సు ముగింపు సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రానికి ఏటా కావాల్సిన ఆదాయం రూ.76వేల కోట్లు-. గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం. దీర్ఘకాలం ప్రయోజనాల దృష్ట్యా పది సూత్రాలు తీసుకువచ్చాం. ఉపాధి కల్పనకు భవిష్యత్తులో చాలా ప్రాధాన్యం ఉంటు-ంది. రాష్ట్ర వృద్ధిరేటు- 15 శాతం సాధించాలి. శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయన్నారు. ఒక కుటుంబం.. ఒక వ్యాపారవేత్త నినాదం తీసుకున్నాం. నైపుణ్యం పోర్టల్ ద్వారా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నాం. ఉపాధి కల్పనతో ఆదాయం సృష్టి జరుగుతుంది. మానవ వనరులను సమర్థంగా ఉపయోగించుకోవాలి. ఈ ఏడాది 35శాతం క్రైమ్ రేటు తగ్గాలి. జిల్లాల్లో పరిస్థితుల మేరకు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలి. అన్ని కార్యాలయాల్లో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలి. రాయలసీమకు సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ వచ్చే అవకాశం ఉంది. అన్ని వాహనాలు ఎలక్ట్రిక్‌కు మారాల్సిన అవసరం ఉంది. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేసుకుంటే విద్యుత్ భారం తగ్గుతుంది. సర్క్యులర్ ఎకానమీలో పోలీసు వ్యవస్థ భాగస్వామ్యం కావాలని సీఎం వివరించారు. డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, ఎన్.ఎం.డీ ఫరూక్, సీఎస్, డీజీపీ సదస్సులో పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాల నిర్మాణం



మొదటి పేజీ తరువాయి

నిర్వహణకు ఏర్పాట్లు- చేస్తున్నాం. ఈనెల 24న మీనలగ్నంలో ధ్వజారోహణం, అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈనెల 28న శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నాం. చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ని బీఆర్ నాయుడు విడుదల చేశారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు- చేస్తున్నట్లు- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్ లో మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి ఛైర్మన్ మీడియాకు వివరించారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు-వస్త్రాలను సమర్పిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు- చేపడుతున్నాం. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారు పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిఏసి- 5 శ్రీ వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్ లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను గణన చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, వివిధ దేవతామూర్తుల ఆర్చిలు, ఎల్ఇడి తోరణాలు, అన్ని ప్రధాన కూడళ్ళలో పెద్ద ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బ్రహ్మోత్సల సందర్భంగా ఈ నెల 23వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్.ఆర్.ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశారు. బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశారు. ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా ఈ నెల 27వ తేదీ రాత్రి 9 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నాం. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు- నడక దారులు 28వ తేదీన రౌండ్ ద క్లాక్ తెరిచే ఉంటాయి. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సిసి కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు స్వామివారి వాహనసేవలను వీక్షించేలా హెచ్‌డి క్యాలిటీతో నాణ్యంగా ప్రత్యక్ష ప్రసారం చేస్తాం. గరుడసేవనాడు 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు- భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకున్నాం. తిరుమలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఫల పుష్ప ప్రదర్శన, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేస్తున్నాం. అదే విధంగా, కర్ణాటక రాష్ట్రం బెలగావిలోని కొలికోప్ప గ్రామంలో శ్రీవాణి ట్రస్టు నిధులతో 7 ఎకరాలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని నిర్మించేందుకు ఆమోదించాం. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రూ. 7.20 కోట్లతో రాజగోపురం, ముఖ మండపం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ఆభరణాలు, అదేవిధంగా ఆలయంలో తాగు నీటి సౌకర్యం, ఆర్చి, మరుగుదొడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు దశలవారిగా చేపట్టేందుకు నిర్ణయం. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయ పుష్కరిణి, కల్యాణ వేదిక మండపం, రాజగోపురం, ఆర్చి, కల్యాణ మండపం తదితర అభివృద్ధి పనులకు రూ.5.73 కోట్లు-, తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి పుష్కరిణి పునః నిర్మాణానికి రూ.1.50 కోట్లతో పనులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన బద్రి వెంకటరెడ్డి, బద్రి విష్ణువర్ధన్ రెడ్డిలు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం కాజా గ్రామంలో సర్వే నంబరు 141-2లో రూ.89.54 లక్షల విలువ చేసే 0.74 సెంట్ల స్థలాన్ని దాతలు విరాళంగా అందించారు. సదరు భూమిని స్వీకరించేందుకు ఆమోదం తెలిపారు.


# దేశ రాజకీయాల్లో 1983వ సంవత్సరం ఓ సంచలనం

## 'సజీవ చరిత్ర' పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు



**అమరావతి :** దేశ రాజకీయాల్లో 1983వ సంవత్సరం ఒక సంచలనమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతో కొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. గవర్నర్ రామ్‌లాల్ చర్యను దేశమంతా తిప్పికొట్టిందని అన్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ-ఆధ్వర్యంలో రూపొందించిన 'సజీవ చరిత్ర' పుస్తకాన్ని విజయవాడ పోరంకిలోని మురళీ రిసార్ట్సులో ఏర్పాటు-చేసి కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సజీవ చరిత్ర పుస్తకం ద్వారా 1984లో చోటు- చేసుకున్న వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. మూడున్నర దశాబ్దాలపాటు- కాంగ్రెస్ పాలనకు 1983 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠమని చెప్పారు. 161 మంది ఎమ్మెల్యేలతో అప్పటికప్పుడు రామకృష్ణ స్టూడియోకి వెళ్లి క్యాంప్ పెట్టామని గుర్తుచేశారు. అప్పట్లో 18 నెలలకి ఒక ప్రభుత్వం మారేది.. మహా పోరాటంలో గెలిచింది ఒక్క ఎన్టీ రామారావు మాత్రమే అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి జరిగిన ద్రోహంపై ప్రజలు తిరగబడ్డారన్నారు. ఇంద్రసేనారెడ్డి అప్పట్లో ఎమ్మెల్యేలు తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. దేశంలో నాయకులందరినీ ఒక తాటి మీదకు తీసుకొచ్చేందుకు వెంకయ్యనాయుడు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఆ రోజు గవర్నర్ రామ్ లాల్ ఏకపక్షంగా వ్యవహరించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చారన్నారు. దేశంలో తమకు ఎవరూ ఆశ్రయం ఇవ్వకపోతే రామకృష్ణ హెగ్డే ఒక్కరే కర్ణాటకలో ఆశ్రయం ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే చాలామంది తిరిగి ఇంటికి వెళ్లిన పరిస్థితి ఉందని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇచ్చేవరకు పోరాటం చేస్తామని.. కచ్చితంగా సాధిస్తామని స్పష్టం చేశారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అని చెప్పిన ఏ-కై-క వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. నదులు అనుసంధానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం అమలవుతోందని చెప్పారు. ఎన్టీఆర్ చేసిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన యాంటీ- కాంగ్రెస్ ఉద్యమం దేశంలో ఇప్పుడు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ వేసిన ఫౌండేషన్ ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం సుస్థిరంగా ఉండేందుకు దోహదపడుతోందన్నారు.

# వివేకా హత్య కేసులో మళ్లీ దర్యాప్తు



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం ఆదేశించింది. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు. మంగళవారం నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరుతున్నారని, అందుకు కోర్టు తగిన ఆదేశాలు ఇస్తే.. దర్యాప్తు కొనసాగించేందుకు సీబీఐ సిద్ధంగా ఉందని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. సీబీఐ దర్యాప్తు విషయంలో ట్రయల్ కోర్టులో మరో పిటిషన్ వేయాలని సునీతకు సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతించింది. పిటిషన్ వేసిన 8 వారాల్లో మెరిట్స్ ఆధారంగా నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది.

# ప్రజాస్వామ్యవాదివి అయితే అసెంబ్లీకి రా

మొదటి పేజీ తరువాయి

విసిరారు. మంగళవారం నెల్లూరులో మీడియాతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు. జగన్ ఏమి అడిగినా సమాధానం చెప్పడానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, మంత్రులు అందరూ సిద్ధంగా ఉన్నారని ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోని సమస్యలను కూడా చెప్పుకునే పరిస్థితిలో వారు లేరని విమర్శించారు. 11 నియోజకవర్గాల్లో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రజలని గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. జగన్‌కి ఓటు- వేసిన వాళ్లకి కూడా న్యాయం చేయడం లేదని విమర్శించారు. దిగజారుడు రాజకీయ వ్యవస్థకి జగన్ వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. ఆయనకి విచక్షణ, విజ్ఞానం, ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయాలకు సరిపోరని ఆక్షేపించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అందరూ రాజీనామా చేయండి.. ఎన్నికలకి వెళ్దామని ఛాలెంజ్ చేశారు. అమ్మ పెట్టదు... అడుక్కుతిననివ్వదనే పరిస్థితిలో జగన్ ఉన్నారని సె-టైర్లు గుప్పించారు. జగన్‌కి బుర్ర పనిచేయడం లేదని దెప్పిపొడిచారు. జగన్‌కి కూడా బుర్ర ఉందనే అనుకోని ప్రజలు గెలిపించారని.. కానీ ఐదేళ్ల పాలన తర్వాత ఆయనకు బుర్ర, విజ్ఞానం రెండూ లేవని తేలిపోయిందని విమర్శించారు. రాజకీయ అవినీతిలో కూరుకుపోయిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై నోరు పారేసుకుంటే లాభం ఏముందని ప్రశ్నించారు. ఆత్మకూరులో ఓ పెద్ద మనిషి నోరు పారేసుకుంటు-న్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో ఆత్మకూరుకు ఏమి చేశారో ఆయన చెప్పాలని ఆనం రామనారాయణ రెడ్డి సవాల్ విసిరారు. ఆత్మకూరు గురించి మాట్లాడటానికి కూడా ఆయనకు సిగ్గుండాలని విమర్శించారు. రాజధాని విషయంలో బుర్ర, మతి చెడిపోయిన జగన్‌తో ఏమి మాట్లాడుతామని ఎద్దేవా చేశారు. ఆయనకు తలకాయలో మెదడు లేదు, ఆలోచన శక్తి అంతకన్నా లేదని విమర్శించారు. జగన్‌కి దోచుకోవడం, దాచుకోవడంలో అలవాటు- పడి మతి పోయిందని సె-టైర్లు గుప్పించారు. గతంలో అమరావతి రాజధాని విషయంలో జగన్ ఏమి చెప్పారో గుర్తు లేదా అని ఆనం రామనారాయణ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటన

**అమరావతి :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా అతి పెద్ద పండగ కావడంతో ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. సెలవుల కోసం స్కూల్ విద్యార్థులు ఎంతగానో ఎదురుచూస్తుంటారు. వారే కాదు ఉద్యోగులు సైతం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పాఠశాలలకు దసరా సెలవులపై అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 24 నుంచి వచ్చే నెల అక్టోబర్ 2 వరకు దసరా సెలవులను ప్రకటించింది. మొత్తం 9 రోజుల పాటు స్కూల్ విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చారు. ఇటు తెలంగాణలోనూ ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు దసరా సెలవులు ప్రకటించారు. అధికారికంగా మొత్తం 13 రోజులపాటు పండగ సెలవులిచ్చారు. వచ్చే నెల 4న స్కూల్స్ తిరిగి ప్రారంభం కానున్నాయి. పెద్ద మొత్తంలో సెలవులు ఉండటంతో హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు తమ సొంతూళ్లకు వెళ్లనున్నారు.

# రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు

మొదటి పేజీ తరువాయి

చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని ప్రశ్నించారు మంత్రి అచ్చెన్నాయుడు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## శేరిలింగం పల్లి లో పాస్ పోర్ట్ ఆఫీస్ ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.



**హైదరాబాద్ సెప్టెంబర్ 16( సమయం న్యూస్).:**శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు ఈ రోజు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి శేర్లింగంపల్లి లోని పాత ముంబై రోడ్డు రాయదుర్గ పన్ మక్త పరిసర సిరి బిల్డింగ్ లో పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

## దౌల్తాబాద్ PHC లో మెగా హెల్త్ క్యాంప్-PHC వైద్యురాలు డాక్టర్ అమూల్య ప్రియదర్శిని



**దౌల్తాబాద్ మండలం, సెప్టెంబర్,16-09(సమయం న్యూస్) :** "స్వస్త నారి శశక్త పరివార్ అభియాన్" మెగా హెల్త్ క్యాంప్ లో భాగంగ వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని దౌల్తాబాద్ PHC లో ఈ నెల 17 వ తేదీన జనరల్ హెల్త్ క్యాంప్ మరియు 20 వ తేదీన ENT (చెవి,ముక్కు, గొంతు) కి సంబంధించిన క్యాంప్ మరియు 24 వ తేదీన డెంటల్ క్యాంప్ మరియు 27 వ తేదిన చర్మ వ్యాది క్యాంప్ మరియు అక్టోబర్ 1 వ తేదిన గైనకాలజీ ( స్త్రీలకు సంబంధించిన వ్యాధులు) క్యాంప్ వున్నది ఇట్టి క్యాంప్ లు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు PHC దౌల్తాబాద్ లో జరుగును ఇట్టి క్యాంప్ కు సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్స్ వస్తారు ఇట్టి క్యాంప్ లో క్షయ వ్యాధి పరీక్షలు కూడా చేస్తారు కావున మండల ప్రజలు ఇట్టి క్యాంప్ ను సద్వినియోగం చేసుకోగలరని PHC వైద్యురాలు డాక్టర్ అమూల్య ప్రియదర్శిని తెలిపారు.

## విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించిన పరిగి "షీ" టీమ్ పోలీసులు






**దోమ మండలం,సెప్టెంబర్,16-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయ–ణరెడ్డి( IPS) మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారంవికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండల పోలీస్ స్టేషన్ పరిధి లోని జెడ్. పి. హెచ్.ఎస్. దిర్సంపల్లి పాఠశాల లో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. మహిళ పై జరుగుతున్న నేరాలు. నిర్భయ చట్టం, POCSO Act గురించి. 100డయాల్, "షీ" టీమ్ నం -181. సీసీ కేమెరాలు. బాల్య వివాహాలు. బాల కార్మిక వ్యవస్థ. కమ్యూనిటీ పోలిసింగ్. మానవ అక్రమ రవాణా. మద్యపాన నిషేధం. బ్యాంకింగ్ ఆన్లైన్ మోసా లు. గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. Cyber crimes No:1930 పై అవగాహన. వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్. పి .హెచ్. ఎస్ పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు రూప్ సింగ్, అధ్యాపక బృందం,విద్యార్థులు, విద్యార్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం మండల అధ్యక్షుడిగా వీరబాత్తిని రామకృష్ణ ఎన్నిక



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 16 :** జగదేవపూర్ మండల పద్మశాలి సంఘం సభ్యుల సమావేశం జగదేవపూర్ మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ సమావేశంలో పద్మశాలి సంఘం యొక్క భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది అనంతరం మండల పద్మశాలి యువజన అధ్యక్షుడుగా వీరబాత్తిని రామకృష్ణ ను ఏకగ్రీవ ంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా రాచకొండ అనిల్ ప్రధాన కార్యదర్శిగా బడేంగుల తుకారాం కోశాధికారిగా దండే వేణు కార్యవర్గ సభ్యులు గా దాసరి వెంకటేష్ మంత్రి బాలరాజు కడిక్యాల శ్రీనివాస్ కుందేనా వెంకటరాజు రాచకొండ భాస్కర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న నా కుల బంధువులకు అందరికీ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను నాకు ఇచ్చిన బాధ్యతను పద్మశాలీల అభివృద్ధి కోసం సమాజాభివృద్ధి కోసం పాటుపడి పని చేస్తారని తెలిపారు.

# ఇప్పటివరకు ప్రభుత్వ విద్య సంస్థలలో చదివిన విద్యార్థులే ఉన్నత విజయాలను సాధించారు

**- వికారాబాద్ జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్**





**దౌల్తాబాద్ మండలం, సెప్టెంబర్,16-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన "పేరెంట్స్, టీచర్స్ మీటింగ్" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా నోడల్ అధికారి "శంకర్ నాయక్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ హనుమంతు,రిటైర్డ్ హెడ్మాస్టర్ వీరన్న" ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రభుత్వ విద్యాస ంస్థలలో చదివిన విద్యార్థులే ఉన్నత విజయాలను సాధిం చారని, ప్రభుత్వ కళాశాలలో చదివే మీరు కూడా ఉన్నత విజయాలను సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుకునే తమ పిల్లలపట్ల తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రతిరోజూ తమ పిల్లలను ఇంటిదగ్గర చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపల్ హనుమ ంతు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు కనీసం నెలకి ఒక్కసారైనా కాలేజికి వచ్చి అధ్యాపకులను, ప్రిన్సిపాల్ ను కలిసి తమ పిల్లల చదువు గురించి తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల జీవిత అభివృద్ధిలో తల్లిదండ్రులే ప్రధాన పాత్ర వహిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ హెడ్మాస్టర్ వీరన్న మాట్లాడుతూ.. విద్యార్థులు, తల్లిదం డ్రులతో కలిపి ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని కొనియా డారు. కళాశాల అభివృద్ధి తనవంతుగా సహాయసహ కారాలు అందిస్తానన్నారు. సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీపరీక్షలకు సంబంధించిన బుక్స్ మన లైబ్రరీలో అందుబాటులో ఉ న్నాయని, విద్యార్థులు లైబ్రరీకి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దౌల్తాబాద్ లైబ్రేరియన్ శివ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ టి. వసంత మేడమ్ విద్య యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయాన్ని నేర్పించడంలో మా కాలేజ్ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ కాలేజ్ కి పం పించాలని, పిల్లల చదువుపై నిఘా పెట్టాలని, వీలైనంత వరకు పిల్లలను ఫోన్ కి దూరంగా ఉంచాలని తల్లిద ండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు ముఖ్య అతిథులను సన్మానించడం జరిగింది. అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండవ సారి కరిస్తే కుక్కకు జీవిత ఖైదు విధించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం



**న్యూ డిల్లీ సెప్టెంబర్ 16( సమయం న్యూస్).:** వీధి కుక్క లను నియంత్రిం చడానికి జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని నిర్మించిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం..మొదటిసారి మనిషిని కరిచిన కుక్కను 10 రోజుల పాటు జంతు జనన నియంత్రణ కేంద్రంలో ఉంచి.. టీకా వేసి, శరీరంలో మైక్రో చి ప్ను అమర్చి విడు ద ల..రెండో సారి ఆ కుక్క కరిస్తే దాన్ని అదే కేం ద్రంలో జీవితాంతం ఉ ంచేటట్లు ఏర్పాట్లు..కుక్క కాటుపై పశు సంవర్ధక అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, SPCA సభ్యుల కమిటీ దర్యాప్తు..కరిచినట్లు పూర్తి ఆధారాలు ఉంటేనే కుక్కకు జీవిత ఖైదు..

## వర్షాలకు కూలిన ఇల్లు. అధికారులు ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు రాస్తారో.



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 16 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇంకా గుడిసెలకు, కూలిపోయే దశలో ఉన్న ఇండ్ల వారికి పేదలకు చేరలేక పోయింది. ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామని గ్రామ సెక్రటరీల చుట్టూ ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా అయింది అధికారులు మా చేతుల్లో ఏమి లేదు అంతా పైనుంచి వస్తున్నాయి మేము ఇల్లు ఇవ్వలేము అని చేతులు దులిపేసుకుంటున్నారు తిమ్మాపూర్ గ్రామంలో పోసానిపల్లి బాలమణి ఇల్లు నిన్నటి వర్షాల కారణంగా కూలిపోయింది ఇందిరమ్మ ఇల్లు పథకం వస్తే కట్టుకుందామని చూస్తున్నాను అని తెలిపారు ఇలాంటి పరిస్థితి మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో వర్షాలకు కూలి ప్రమాదంలో ఇండ్లు ఉన్నాయి ఇప్పటికీ మండలంలో సాంక్షన్ అయిన ఇండ్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వలేదు అధికారులు ప్రస్తుతం జగదేవపూర్ మండలంలో ఎవరికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలో చూసి వారికి ఇల్లు వచ్చే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ రాజీవ్ గృహకల్పలో కబ్జా చేసిన వారిపై తీసుకోవాల్సిన చర్యలు.

**● ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇలా ఉంటాయి**





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 సమయం న్యూస్.:** అనర్హులు, బినామీల జాబితాను గుర్తించి వారిపై క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తారు. అర్హత లేని వారిని గుర్తించి, వారిది పెట్టబడిన ఇళ్లను తిరిగి ప్రభుత్వానికి స్వాధీనం చేసుకోవాలి. లబ్ధిదారులు బ్యాంకు రుణాల్ని చెల్లించకపోతే, గృహాలను స్వాధీనం చేసుకునేందుకు నోటీసులు జారీ చేసి, రుణాలు చెల్లించకపోతే స్వాధీనం చేసే చర్యలు చేపడతారు. స్థానికంగా ఉండకపోయినవారు లేదా ఇందుకు అనువైన అర్హతలు లేని వారు అద్దెకు ఇళ్లు ఇచ్చినట్లయితే కూడా గృహాలు స్వాధీనం చేసుకుంటారు. అక్రమ పట్టాలతో భూమి ఆక్రమించడం, నకిలీ పత్రాలతో కబ్జా చేసిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులు హౌసింగ్ డిపార్ట్మెంట్, కమిషనర్లు, సబ్ కలెక్టర్లు. బ్యాంకులతో కూడిన కమిటీ ఆకస్మిక పరిశీలనలు చేసి కబ్జాదారులు పై చర్యలు చేపడతారు. సారాంశంగా, కబ్జా చేసిన వారిపై విచారణ చేసి, అనర్హులను తొలగించి, రుణాలు చెల్లించని, స్థానికంగా నివసించని ఖాతాదారుల ఇళ్లు స్వాధీనం చేసుకోవడం, అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించడం కోసం చర్యలు జరుగుతున్నాయి .రాజీవ్ గృహకల్పలో గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమణ చేసి, ప్రభుత్వ పట్టా సర్టిఫికెట్లు తీసుకోకుండా ఆ ఇండ్లలో జీవనం గడపడం చట్టపరంగా అనుమతించబడదు. కాలనీలో నివాసానికి ఆస్తి హక్కులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు కఠినంగా ఉన్నాయి. రాజీవ్ స్వగృహ, గృహకల్ప ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇచ్చే విధానం ఉండగా, ఎవరూ పట్టా సర్టిఫికెట్లు లేకుండా అక్రమంగా నివసించడం చట్టవిరుద్ధం. ప్రభుత్వ భూములు లేక సొంతం కాని ప్రాజెక్టుల ఆయా ప్లాట్లపై ఆక్రమణ జరిగితే, ప్రభుత్వం వాటిని తొలగించి, పట్టా సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారులకు లేదా కొనుగోలుదారులకు అప్పగించే చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం మార్కెట్లో రాజీవ్ స్వగృహ ఇళ్లను. ప్లాట్లను ప్రభుత్వంగా వేలం ద్వారా విక్రయించడం, వాటి హక్కులను చట్టబద్ధంగా బలపరుచడం జరుగుతున్నది. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించిన ఇళ్లపై పట్టా సర్టిఫికెట్లు ఇవ్వరు. వారు అక్కడే జీవనం గడపడం చట్టపరంగా రూటు లేదు.

ముఖ్యాంశాలు...రాజీవ్ గృహకల్పంలో అసలైన లబ్ధిదారులకే ఇళ్లను కేటాయించడం జరుగుతుంది. గుర్తుతెలియని ఆక్రమణలు చట్టవిరుద్ధం. ప్రభుత్వం గుర్తు చేసిన లబ్ధిదారులకే సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి. అక్రమంగా ఉన్న ఇళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులను పబ్లిక్ కు వేలం ద్వారా విక్రయిస్తూ న్యాయపరమైన హక్కులు బలపర్చడం జరుగుతోంది. కాబట్టి, గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించి ప్రభుత్వం నుంచి పట్టా సర్టిఫికెట్ లేకుండా ఆయా ఇండ్లలో జీవనం గడపడం చట్టపరంగా సాధ్యం కాదు. రాజీవ్ గృహకల్ప ఇండ్ల విషయంలో కఠినమైన నిబంధనలు చట్ట ప్రకారం వెల్లడించింది.

# రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

**● జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 16,( సమయం న్యూస్).:** లింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్ పూర్ మీదుగా సుల్తాన్ పూర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ వరకు రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వీ. కర్ణన్ ఇంజనీర్లను ఆదేశించారు.మంగళవారం రెండు నెలల క్రితం ప్రారంభించిన లింగంపల్లి ,అమీన్ పూర్, సుల్తాన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ ఆర్ వి కర్ణన్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి హైవేకు కనెక్ట్ చేస్తే ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందనీ ఎంపీ రఘునందన్ రావు కమిషనర్ ను కోరారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే అధికారులు ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించాలని సూచించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే అమీన్ పూర్, సుల్తాన్ పూర్, బొల్లారం ప్రజలతో పాటు శేరిలింగంపల్లి వాసులకు కూడా రింగ్ రోడ్ ప్రయాణం మరింత సులభతరం కానుంది. పర్యటనలో కమిషనర్ వెంట శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, చీఫ్ ఇంజనీర్ ( ప్రాజెక్ట్స్)భాస్కర్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే "స్పెషల్ సర్చ్" లు ఏర్పాటు చేయడం జరుగుతుంది

**- డిఐజి, ఛార్మినార్ జోన్-VI, తఫ్సీర్ ఇక్బాల్, IPS.**







**వికారాబాద్, సెప్టెంబర్,16-09(సమయం న్యూస్) :** వార్షిక తనిఖీలలో భాగంగా, డిఐజి, ఛార్మినార్ జోన్ (జోన్ - VI), తఫ్సీర్ ఇక్బాల్,IPS ఈరోజు జిల్లాలోని చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ భవనం, పరిసరాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు, కేసుల వివరాలు, మరియు వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు చాలా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. చెంగోముల్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలని సూచించారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి, ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే, వెంటనే స్పెషల్ సెర్చ్ ఆపరేషన్లు మరియు నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం డిఐజి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలతో మర్యాదగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన గ్రామాలలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని, రౌడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని, ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి, IPS, అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ ఎన్. శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, చెంగోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిశుభ్రతకు నిలయంగా మారిన రాజీవ్ గృహకల్ప

- ● ప్లాస్టిక్ కవర్లలో చెత్తాచెదారాలు పడేస్తున్న కాలనీవాసులు....
- ● అంతు చిక్కని రోగాలతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న ప్రజలు.





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 సమయం న్యూస్.:** అపరిశుభ్రతకు నిలయంగా శేరిలింగంపల్లి 106 డివిజన్ మారిందని, కాలనీవాసులు వాపోతున్నారు, కొంతమంది అంతుచిక్కని రోగాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం, దగ్గు తుమ్ము, ఛాతిలో నొప్పి, పడిశము, లాంటి జబ్బులు ప్రబలుతున్నాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు, గత నాలుగు నెలల నుండి దోమల నివారణ కోసం స్ప్రే చేయకపోవడంతో ఇండ్లలోకి దోమలు ప్రవేశించి కాలనీ వాసులను అనేక రోగాలకు గురి చేస్తున్నాయి, ఇవి ఈ విషయమై సంబంధిత డిప్యూటీ కమిషనర్ కు సలాం తెలంగాణ టీవీ జర్నలిస్ట్ వినతిపత్రం సమర్పించగా వెంటనే స్పందించి సిబ్బందిని పంపించారు, అయినా 82 బ్లాక్ లో ఉన్న రాజీవ్ గృహకల్పలో దోమల బెడద తగ్గలేదని ప్రజలు వాపోతున్నారు, అధికారుల స్పందించి పొగతో వచ్చే మిషిన్ ను పంపించాలని అధికారులను కోరుతున్నారు, లేని పక్షములో ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రజల ఆరోగ్యాలు కాపాడడానికి దోమల నివారణ స్ప్రే మిషన్లను పంపించి ప్రజల ఇబ్బందులను కాపాడే బాధ్యత ఎంతైనా ఉందన్నారు. జిహెచ్ఎంసి అధికారులు స్పందించి... చెత్తాచెదారాలు ఇంట్లో మధ్యలో వేసిన వారిపై జరిమానా శిక్ష విధించాలి.ఇండ్ల మధ్యలో కొంతమంది అవగాహన లేని వారు ప్లాస్టిక్ కవర్లలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు, పడవేయడంతో అందులో దోమలు పుట్టి ప్రజలపై వాలడంతో అనేక రోగాల బారిన పడుతున్నారు, అవగాహన చేసుకోలేని కొంతమంది ఇలాగ ప్రవర్తించిన వారిపై శిక్షతో పాటు జరిమానా విధించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు

# గ్రామ,మండల అభివృద్ధికి నిధులపై ఎంపీ రఘునందన్‌రావుతో చర్చ.



**రాయపోల్,సెప్టెంబర్16:** మండలం లోని మంతూర్ గ్రామానికి చెందిన మండల బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి మంగళవారం మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావును ఆయన నివాసం పటాన్చెరువులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గ్రామీణాభివృద్ధి,మౌలిక వసతులు, రహదారులు, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో నిధుల అవసరాన్ని వివరించారు.గ్రామ,మండల అభివృద్ధికి కేంద్ర నిధులు కేటాయించేలా ప్రత్యేకంగా చూడాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు.నాయకుల సూచనలను శ్రద్ధగా విన్న ఎంపీ రఘునందన్‌రావు, అభివృద్ధి కార్యక్రమాల కోసం తగిన నిధులను తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు మేలు చేసే పనుల విషయంలో ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కికి తీవ్ర అస్వస్థత..!



**హైదరాబాద్ సెప్టెంబర్ 16( సమయం న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసేందుకు సచివాలయం లోని ఆయన పేషీకి మధు యాష్కి వచ్చారు. అదే సమయంలో మధు యాష్కికి ఛాతిలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. దీంతో, అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు, సిబ్బంది కలిసి మధు యాష్కిని చికిత్స నిమిత్తం గచ్చిబౌలి లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. మధు యాష్కి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయండి.

**● జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



**ఆదిలాబాద్ సెప్టెంబర్ 16( సమయం న్యూస్).:** ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు, తదితర వాటి పరిస్థితి పై సమీక్షించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మున్సిపాలిటీ , నీటి పారుదల శాఖలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వరదల ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం గా పరిష్కరించేందుకు తాత్కాలిక, శాశ్వత చర్యల పై సుదీర్ఘంగా అధికారులతో చర్చించారు. ముఖ్యంగా మావల చిన్న చెరువు, ఖానాపూర్ ట్యాంక్ నుండి నీరు మితిమీరిన నేపథ్యంలో ఏర్పడిన సమస్యలను కలెక్టర్ సవివరంగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా నీటిపారుదల, మున్సిపాలిటీ శాఖల అధికారులను సంయుక్తంగా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, తగిన ప్రతిపాదనలను సిద్ధం చేసి వీలైనంత త్వరగా ప్రభుత్వానికి సమర్పించాలని అన్నారు.ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు కలెక్టర్ కువివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీన్ రాజు, ఇరిగేషన్ అధికారి విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**● కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**● సాలూర తహసీల్దార్ కార్యాలయం తనిఖీ**



**నిజామాబాద్, సెప్టెంబర్ 16 ( సమయం న్యూస్).** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సాలూర తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి మండలంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ వై.వి.శశిధర్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కోసం ముందస్తుగానే అవసరమైన జాబితాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎస్.ఐ.ఆర్ ను పకడ్బందీగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# అక్టోబర్ 1వ తేదీ నుండి రేషన్ షాపులు బంద్

**హైదరాబాద్ సెప్టెంబర్16( సమయం న్యూస్).:** పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని పౌర సరఫరా శాఖకు సమ్మె నోటీసులు ఇచ్చిన రేషన్ డీలర్లు వచ్చే నెల 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులు బంద్ చేయనున్నట్టు ప్రకటించిన రేషన్ డీలర్ల సంఘాలుకాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ నిధులు విడుదల చేయడం లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని రేషన్ డీలర్ల సమ్మె బాటవెంటనే నిధులు విడుదల చేయకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ పౌర సరఫరా శాఖకు సమ్మె నోటీసులు ఇచ్చిన రేషన్ డీలర్లు

# ముషీరాబాద్ లో నాలా ప్రమాద స్థలాన్ని పరిశీలించిన బీజేపీ కార్పొరేటర్స్

**హైదరాబాద్ సెప్టెంబర్16( సమయం న్యూస్) :** ముషీరాబాద్ లోని వినోభానగర్ లో దినేష్ అనే యువకుడు వర్షం లో నాలా లో పడి ప్రమాదానికి గురైనా స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ హైడ్రా, జి. హెచ్. ఎం. సి, వాటర్ వర్క్స్ లలో పరస్పర సమన్వయ లోపం వల్లే ఇటువంటి ప్రమాదలకు కారణం అన్నారు. వర్షా కాలం లో ముందే సంసిద్ధంగా ఉండాల్సిన వ్యవస్థలు పదే పదే చెప్పినా నిర్లక్ష్యం తో వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రారంభోత్సవాలకు పోటీ పదే ఇంచార్జి మంత్రులు, మేయర్ ఇప్పుడు ఎందుకు కనపడలేరు అన్నారు. ఇప్పటి కైనా బాద్యులపై చెర్యలు తీసుకొని, బాధితులకు పరిహారం ఇవ్వాలని, ముందు ముందు ఇటువంటి పరిస్థితులు రాకుండా చెర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, కొప్పుల నర్సింహా రెడ్డి,శ్రవణ్, బండారు శ్రీవాణి, రవి చారీ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు బిజెపి గజ్వేల్ మండలం శాఖ తరపున ఘన సన్మానం



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 16:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బారు అరవింద్, ఉపాధ్యక్షులు భినమైన ప్రభాకర్, శాతం స్వామి, మండల నాయకులు మురాడి లక్ష్మణ్, గడ్డం నవీన్, పొట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం రైతులకు అందు బాటులో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వ అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బిజెపి నాయకులు తెలిపారు.

# విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం



**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 16 (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగులో ఈ నెల 17వ తేదీన బుధవారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం సభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ విశ్వకర్మ భగవాన్ కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు సామరస్యానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంగయ్య, వినోద్, బ్రహ్మాచారి, పద్మాచారి, యాదయ్య చారి తదితర సంఘం సభ్యులు పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు.

# నాణ్యతతో పనులు పూర్తి చేయండి

**- కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**



**పటాన్ చెరు, సెప్టెంబర్ 16 (సమయం న్యూస్) :** నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సూచించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని యాదవ సంఘం శ్మశాన వాటికలో సీసీ ప్లాట్ఫారం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మంగళవారం పరిశీలించారు. జిహెచ్ఎంసి నిధులతో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో ఈ నూతన సీసీ ప్లాట్ఫారం నిర్మాణం జరుగుతోంది. ప్రజలకు ఉపయోగపడేలా, ఎత్తుపల్లాలు లేకుండా, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, శ్మశాన వాటికలో సౌకర్యాలు మెరుగుపరచడం తమ ప్రాధాన్యతగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు శ్మశాన వాటికలో అవసరమైన సౌకర్యాలు కల్పించడం జిహెచ్ఎంసి బాధ్యతలో భాగమని ఆయన అన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారండి

- జిల్లా భాజపా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి
- గుమ్మడిదలలో రక్తదాన శిబిరం



**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 16,(సమయం న్యూస్)** :రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా సేవపక్షం కార్యక్రమాల లో భాగంగా గుమ్మడిదల మండల కేంద్రంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని బీజేపీ మండల అధ్యక్షులు ఐలేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రక్తదానం చేయడం గొప్ప సేవ అని, ఒకే ఒక్క రక్తపు యూనిట్ ప్రాణాలను కాపాడగలదని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని, మోదీ గారి పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సమాజానికి ఉపయోగకరమని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఐలేష్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పుట్టినరోజును సేవా దినోత్సవంగా గుర్తించుకోవడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం పార్టీ లక్ష్యం అని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, రాంరెడ్డి, సృజన ,లక్ష్మి ,తదితర నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు ముందుకు వచ్చి రక్తదానం చేసి సేవా కార్యక్రమానికి తోడ్పడ్డారు.

# జిన్నారం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 16 (సమయం న్యూస్) :** జిన్నారం మండలంలో మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి (ఎంఈఓ) కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయుల కృషి, నిబద్ధత, విద్యార్థుల అభ్యాసంలో సాధించిన విజయాలను ప్రశంసిస్తూ వారికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కుమారస్వామి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలను గుర్తించి సత్కరించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల నిబద్ధతతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ విజయ్ కుమార్, కవిత, మృదుల పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే సంఘ బాధ్యులు అనిల్ కుమార్, ఉమాదేవి, రామచందర్, ప్రదీప్ తదితరులు కూడా పాల్గొని ఉపాధ్యాయులను ప్రోత్సహించారు

# ఘనంగా హిందీ దివాస్ వేడుకలు




**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 16,(సమయం న్యూస్) :** హిందీ దివస్ వేడుకలు వావిలాల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 14వ తేదీ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, హిందీ పండిట్ మాధవీలత ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థుల కోసం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు హెచ్.ఎం. విజయ్‌కుమార్ స్వయంగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఏకపాత్రాభినయాల ద్వారా హిందీ సాహిత్య మహనీయుల భావజాలాన్ని ప్రతిబింబించారు. శ్రీచరణ్ తులసీదాస్ పాత్రలో, హర్ష కబీర్ దాస్ పాత్రలో, రిషికా వర్మ మీరాబాయి పాత్రలో ప్రదర్శనలు ఇచ్చి సందేశాత్మకంగా హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజారావు, వై.వి. శర్మ, ఋషిరాజిరెడ్డి, జయలత, పవన్‌రాజు, పెంటయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హిందీ భాష దేశ ఐక్యత, సాంస్కృతిక సంపదలో కీలకమని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

# జిన్నారం మున్సిపల్ ఆఫీసు పరిసరాల్లో అపరిశుభ్రత

**- సమీప నివాస ప్రజల ఆవేదన**

**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 16(సమయం న్యూస్) :**

జిన్నారం మున్సిపల్ ఆఫీసు పరిసరాల్లో చెత్త పేరుకుపోయి స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వలన వారాల తరబడి అక్కడే చెత్త గుట్టలు పేరుకుపోయి, దుర్వాసనతో చుట్టుపక్కల వాతావరణం దుర్భరంగా మారింది. మురికి వాసనతో పక్కన నివసించే ప్రజలు, వ్యాపారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లోనే పరిశుభ్రత లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కార్యాలయం ఎదుటే చెత్త సమస్య కొనసాగుతుండటం విచారకరమని చెబుతున్నారు.



అనేకసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని, ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే చెత్త తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజలు ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే మున్సిపల్ ప్రతిష్టే దెబ్బతింటుందని స్థానికులు హెచ్చరించారు.

# విద్యాసంస్థల బంద్ పై తెలంగాణ ప్రభుత్వం తుది నిర్ణయం

- ప్రభుత్వం ఇచ్చిన హామీతో కళాశాలలయజమాన్యాలు.
- బంద్ విరమించుకున్నాయి.

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 సమయం న్యూస్ :** తెలంగాణలోని ప్రైవేట్ ప్రొఫెషనల్, డిగ్రీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు చేపట్టిన నిరవధిక బంద్‌కు బ్రేక్ పడింది. ప్రభుత్వం ఇచ్చిన హామీతో ఆయా కళాశాలల యాజమాన్యాలు బంద్ ను విరమించుకున్నాయి,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలలో 600 కోట్ల రూపాయలను వారం రోజుల్లోగా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. మిగిలిన 600 కోట్ల రూపాయల మొత్తాన్ని కూడా దీపావళిలోగా అందజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో బంద్ ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించాయి. సోమవారం ప్రారంభమైన ఈ నిరవధిక సమ్మె.. రాత్రి నాటికి ముగిసినట్టయింది. నేటి నుంచి ఆయా కళాశాలలు, విద్యాసంస్థలన్నీ కూడా యధావిధిగా పని చేయనున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం



అధికారికంగా ప్రకటించింది. ప్రైవేట్ ప్రొఫెషనల్, డిగ్రీ కళాశాలలు, విద్యాసంస్థల యజమానులు, ప్రతినిధులతో ఏర్పాటైన తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సంఘాల సమాఖ్యతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విద్యాశాఖ అధికారులు.. సోమవారం రోజంతా చర్చలు జరిపారు. ప్రైవేటు కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద మొత్తం 8,000 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంది. గత ఏడాది రూ. 1,207 కోట్ల టోకెన్లు జారీ అయినప్పటికీ, ఆ మొత్తాన్ని విడుదల చేయలేదు. దీన్ని వెంటనే విడుదల చేయాలంటూ విద్యాసంస్థల సమాఖ్య ఈ బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. మంత్రుల కమిటీతో సమావేశం సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన 1,207 కోట్ల రూపాయల గురించి ప్రస్తావించారు. ఈ మొత్తంలో 700 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తంలో ప్రైవేటు ప్రొఫెషనల్ కళాశాలలకు రూ. 500 కోట్లు, ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు రూ. 200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశాయి. చర్చల అనంతరం ప్రభుత్వం 600 కోట్ల రూపాయలను వారం రోజుల్లోగా విడుదల చేయడానికి అంగీకరించింది. మిగిలిన 600 కోట్ల రూపాయలను దీపావళికి నాటికి విడుదల చేయడానికి అంగీకరించింది. ఈ రూ. 600 కోట్లు ఇప్పటికే జనరేట్ అయిన టోకెన్‌లకు సంబంధించినవని, భవిష్యత్తులో బకాయిలు పేరుకుపోకుండా చెల్లింపులను క్రమబద్ధీకరిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వాన్ని అనేక సమస్యలతో చుట్టుముడుతున్నది ఎవరు.?

- నిరసనలు. ధర్నాలు.ఆరోగ్యశ్రీ, కళాశాలల యజమాన్యాలు,
- ప్రభుత్వం పైన పగ పట్టిందెవరు...?
- 10 సంవత్సరాల పాలనలో ఏం చేశారు.?



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 సమయం న్యూస్. కే బి రాజు.**

తెలంగాణ ప్రభుత్వాన్ని ఇప్పుడు అనేక సమస్యలు చుట్టుముట్టినట్టు కనిపిస్తోంది. ఒకేసారి కొన్ని వర్గాలు నిరసనలు, ఆందోళనలకు దిగడం..సేవలను నిలిపివే స్తామని చెప్పడం ఇప్పుడు పలు అనుమానాలకు తెర లేపింది. ముఖ్యంగా ఇప్పుడు తెలంగానలో కాలేజీలు తాము ఇక సేవలను కొనసాగించలేమని చెబుతూ ఇప్పటికే బంద్ నిర్వహించాయి. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయిం బర్స్మెంట్ నిధులను విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు.

ఫీజు రీయింబర్స్మెంట్ చేయకపోతే కాలేజీలు మూసేస్తామని వార్నింగ్లు.. రాష్ట్రంలో ప్రతిఏటా 12.50 లక్షల మంది ఫీజు రీయింబర్స్మెంట్ పొందుతున్నారు. ఇందులో 5 లక్షల మంది కొత్తవాళ్ళు ఉంటారు. అన్ని కోర్సులకు కలిపి ఏటా 2 వేల 350 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ కింద చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు ఎంత ర్యాంకు వచ్చినా పూర్తి ఫీజు రీయింబర్స్ చేస్తున్నారు. బీసీలకు మాత్రం 10 వేల లోపు ర్యాంకు వస్తేనే ఇంజనీరింగ్లో మొత్తం చెల్లిస్తున్నారు. ఆపై ర్యాంకులకు 35 వేలు మాత్రమే ఇస్తారు. అయితే ఇప్పటికే మంజూరైన 12 వందల కోట్లను వెంటనే విడుదల చేయాలన్నది కాలేజీల డిమాండ్.

ఆరోగ్యశ్రీ సేవలను ఆపేస్తామన్న ప్రైవేట్ హాస్పిటల్స్..

ఓ వైపు ఈ ఆందోళనలు కొనసాగుతున్న సమయంలోనే మరో సమస్య వచ్చింది. అదే ప్రైవేట్ హాస్పిటల్స్లో ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తామంటూ ప్రకటన. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో.. తమ సేవలను నిలిపివేయనున్నట్లు ప్రైవేట్ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి ఈ సేవలను నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. ఆరోగ్య శ్రీ సేవల ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులకు 1400 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపింది.మెట్రో సేవలను కొనసాగించలేమన్న ఎల్ అండ్ టీ..ఇక మరో సమస్య.మెట్రో నగరం ఇటు చివర నుంచి అటు చివరకు సునాయసంగా ప్రయాణించేందుకు మెట్రో ఇప్పుడు ఎంతో అవసరం. కానీ మెట్రో సేవలను ఇక తాము కొనసాగించలేమంటోంది ఎల్ అండ్ టీ. ఇప్పటికే దీనికి సంబంధించి కేంద్రానికి లేఖ కూడా రాసింది. ఇప్పటికే ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని.. ఇక తమ వల్ల కాదని చెబుతోంది ఎల్ అండ్ టీ. గత కొన్నాళ్ళుగా వరుసగా నష్టాలు రావడం.. భారీ మొత్తంలో బకాయిలు పెండింగ్ ఉండటం వల్ల.. మెట్రో రైళ్లను నడపడం కష్టంగా ఉందని.. కొన్ని రోజుల క్రితమే ఎల్ అండ్ టీ కేంద్రానికి లేఖ రాసింది.

ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదన్న ఎల్ అండ్ టీ..ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఆలస్యం అవుతున్నాయి. ఇటు టికెట్లపై వచ్చే ఆదాయం రైళ్ల నిర్వహణకు చాలడం లేదు. దీంతో మెట్రో రైళ్లు నడపడం తమకు కష్టంగా ఉన్నట్లు నిర్మాణ కంపెనీ వెల్లడించింది. విద్యుత్ చార్జీలు, ఉద్యోగుల జీతాలు, నిర్వహణ ఖర్చులు, ఇతర ఖర్చులన్ని కలిసి ఆర్థికంగా భారంగా మారిందని చెబుతోంది. మెట్రో తొలి దశలోని తమ ఈక్విటీ వాటాను కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మేందుకు రెడీగా ఉన్నామని తెలిపింది.

ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వ్యూహాత్మకంగా కుట్ర జరుగుతుందా?..అన్నీ బాగానే ఉన్నాయి. కానీ ఇవన్నీ ఒకేసారి జరగడంపై ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇంతకాలం సైలెంట్గా ఉన్నవాళ్లు ఇప్పుడెందుకు గొంతెత్తున్నారు? ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వ్యూహాత్మకంగా కుట్ర జరుగుతుందా? అనే అనుమానాలు మొదలయ్యాయి.

# జే యు హెచ్ జిల్లా అధ్యక్షుడిగా సయీద్ అహ్మద్ ఖా స్మి ఎన్నిక ఏకగ్రీవం




ఖమ్మం సెప్టెంబర్ 16 :( సమయం న్యూస్ ) జమీయత్ ఉలేమా ఏ హింద్ (జేయూ హెచ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖా స్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక అజీజే మిల్లత్ మసీదులో మంగళవారం ఎన్నిక జరిగింది. ఈ విధంగా జే యు హెచ్ జిల్లా అధ్యక్షుడిగా సయీద్ అహ్మద్ ఖా స్మి ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి జేయుహచ్ ఎన్నికలు జరుగుతుంటాయి. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఎన్నికైన సయీద్ అహ్మద్ ఖా స్మి2025 నుండి 2027 వరకు పదవి బాధ్యతలు నిర్వహిస్తారు. మొన్నటి వరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగాజే యు హెచ్ సభ్యత్వాల నమోదు జరగగా 34 వేల మంది ఆఫ్లైన్ ద్వారా , 3 వేల మంది ఆన్ లైన్ ద్వారా సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 21 మండలాలకు చెందిన నాయకులు హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొని , ఎన్నికను ఏకగ్రీవం చేశారు. జిల్లా అధ్యక్షుడు తో పాటుఐదుగురిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మౌలానా షేక్. ముజాహిద్ ఇషాతి , ముఫ్తీ ఉమర్ ఫారూఖ్ , ముఫ్తీఇమ్రాన్ ఖాన్ ఖా స్మిషహ్యముఫ్తీ అబ్దులరౌ ఫుఖాన్ ఖా స్మి , మౌలానా ఆరిఫ్ ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యదర్శిగా హాఫీజ్ఫజ్జల్లులా , కోశాధికారిగా మౌలానా సాబీర్ ఖా స్మిషహ్యారు.మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రారంభమైన ఈ ఎన్నికలకు రాష్ట్ర నాయకులు మౌలానా అబ్దుల్ సత్తార్ ఖా స్మి ( వరంగల్ ) పరిశీలకుడిగా వ్యవహరించగా ముఫ్తీ జలాలుద్దీన్ పర్యవేక్షించారు. మొత్తం ఈ ఎన్నిక ప్రక్రియ మౌలానా హిమాయత్తుల్లా అధ్యక్షతన జరిగింది. ఎన్నిక ముందు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖా స్మి , ముఫ్తీ జలాలుద్దీన్ ప్రసంగించారు. జమియతులేమా హింద్ 1919లో ఆవిర్భవించి నాటి దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొని అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణకు పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా విపత్తుల పరిస్థితులు నెలకొన్న సమయంలో రాజకీయాలకతీతంగా స్థాపితమైన తమ జేయు హెచ్ కుల ,మత రాజకీయాలకతీతంగా వితరణ ఇతర సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై గవర్నమెంట్ పాఠశాలలో ఒక ప్రేరణాత్మక కార్యక్రమం



**మీర్పేట్ సెప్టెంబర్ 16 (సమయం న్యూస్ )**ప్రముఖ ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ మరియు ట్రైనర్ శ్రీ రాజేష్ విద్యార్థులకు శక్తివంతమైన సందేశాన్ని అందించారు. మాదకద్రవ్యాలు మన జీవితాలను, ముఖ్యంగా యువతను చిన్నాభిన్నం చేస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడి, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యం కలిసి ఒక ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు, ఇది అందరినీ ఆకట్టుకుంది.రాజేష్ తన ప్రసంగంలో మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై చూపే ప్రతికూల ప్రభావాలను వివరించి, వాటికి దూరంగా ఉండి సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు ఈ సెషన్ ద్వారా అనేక కీలక అంశాలను నేర్చుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నిర్వహించేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని రాజేష్ గారు ఉపాధ్యాయులతో చెప్పారు.ఈ కార్యక్రమం యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన పెంచడంతో పాటు, సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఇలాంటి ప్రయత్నాలు మన సమాజాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆశిస్తున్నాము.

# పిల్లలకు చట్టాల పై అవగాహన

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జస్టిస్ భవన్ చంద్ర



**సంగారెడ్డి సెప్టెంబర్16( సమయం న్యూస్).:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు ప్రభుత్వ నూతన బాలుర ఉన్నత పాఠశాల , సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు, ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు సన్మానం

- ఊట్ల మత్స్య సహకార సంఘం సభ్యులు



**పటాన్ చెరు,జిన్నారం,సెప్టెంబర్16(సమయం న్యూస్) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ను ఉట్ల మత్స్యశాఖ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు జిన్నారం పరిసర ప్రాంతాలలోని చెరువులు, కుంటలపై ప్రత్యేక నిఘా పెట్టాలని కమిషనర్ ను కోరారు. మత్స్యకారుల జీవనాధారం రక్షణకు, చెరువుల సంరక్షణకు మున్సిపల్ స్థాయిలో మరింత శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకర బోయిన మహేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉట్ల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు, ప్రధాన కార్యదర్శి పూజారి బిక్షపతి, ఉపాధ్యక్షులు కప్పర మహేష్, బోగురు బాల్లేష్ ముదిరాజ్, డైరెక్టర్లు బోగురు మల్లేష్, పూజారి శ్రీను, సుంకర బోయిన కృష్ణ, పూజారి శివరాజ్, పుట్టి బాబు, శిరుమని మల్లేష్, సుంకర బోయిన శ్రీకాంత్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సంఘం ప్రతినిధుల ఈ సన్మానం పై మున్సిపల్ కమిషనర్ ధన్యవాదాలు తెలియజేస్తూ, మత్స్యకారుల అభ్యున్నతికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పాఠశాలలోఖాళీ ఉన్న పోస్టులను వాలింటర్లతో భర్తీ చేయండి

- టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజారెడ్డి



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 16(సమయం న్యూస్) :** పదోన్నతుల అనంతరం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను విద్యా వలంటీర్లతో భర్తీ చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర కౌన్సిలర్ కే.రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిన్నారం మండలంలోని చెట్లపోతారం, గడ్డపోతారం, వావిలాల, జిన్నారం, మంగంపేట, శివానగర్ తదితర పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ స్వీకరణ కార్యక్రమాల్లో మంగళవారం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పదోన్నతుల కారణంగా అనేక పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడ్డాయని, వాటిని తక్షణమే వలంటీర్లతో భర్తీ చేయాలని కోరారు.అలాగే పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల నూతన పీఆర్సీపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. సీపీఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీపీటీఎఫ్ అధ్యక్షులు కె.రామచందర్, జిల్లా నాయకులు ఎం.ఆనందం, కె.వరప్రకాశ్, కె.రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ

**నిర్మల్ సెప్టెంబర్ 16( సమయం న్యూస్) :** నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మహిళా శక్తి క్యాంటీన్ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. అనంతరం లాబొరేటరీ, స్కానింగ్ కేంద్రం, ఇన్వార్డు, అవుట్వార్డు, ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు. ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులతో మృదువుగా, శ్రద్ధగా వ్యవహరించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీల నాయకులతో తహసిల్దార్ -దీపక్ శ్యామ్స్ న్ సమావేశం



**కొడంగల్, సెప్టెంబర్,16-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ తహసీల్దార్ కార్యాయలంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ ల మార్పిడి, పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతుల కల్పన, ఓటర్లకు పోలింగ్ పై అవగాహన కల్పించుట తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేస్తే ప్రైవేటు ఆసుపత్రులపై ప్రజల తిరుగుబాటు.

- సీఎంకు అండగా 33 జిల్లాల ప్రజలు
- ప్రైవేట్ ఆస్పత్రులపై సీఎం నిఘ పెట్టాలి



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 సమయం న్యూస్.:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కొంతమంది తెర వెనుక దుష్ట శక్తులు. ధర్నాలు. బందులు. రైతులను అడ్డుపెట్టుకొని మాట్లాడడం. ఆరోగ్యశ్రీ పథకాలను బంద్ చేసినట్లు ప్రకటనలు చేయడం. ఫీజు రియంబర్స్మెంట్ లాంటి సమస్యలను అన్ని ఒకేసారి అడ్డంకులు తీసుకురావడంతో సొంత ఇంటి తల్లిదండ్రి కూడా చేయలేని వత్తిళ్లు తేకూడదని ప్రజలు చెబుతున్నారు, నూతనంగా ప్రభుత్వం గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అల్లికి అల్లి పూజకు పూజ చేసి ప్రజల ఆస్తివాటాలను పంచుకోవడంలో తలకాయలు పగల కొట్టుకుంటుందని ప్రజలు విమర్శిస్తున్నారు, తెరవనుక దుష్టశక్తుల మాటలవిని కొంతమంది ధర్నాలు బందులు చేస్తామంటే సీఎం భయపడేది ఉండదు. ఉన్నది ఊసి పోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. కొత్త వాళ్లను పెట్టుకుంటారు. అంతే తప్ప మిగిలింది ఏమీ లేదు పెన్షన్ కూడా దక్కదు. సీఎంతో మంచి గుణవంతులుగా ఉండి పని చేయించుకోవాలి తప్ప రోడ్ లెక్కితే ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని స్పష్టంగా చెప్పవచ్చు. ఇంట్లో చింతకాయ తొక్కుతిని బయటికి వెళ్లి మటన్ బిర్యానీ అడిగినట్లే ఉంది. సమస్యలు రిపీట్ అయితే పరిస్థితి ధర్నాలు చేసే వారికి ఉంటది ఇంకా.

# రాజీవ్ గృహకల్పను హైదరాబాద్ నగరపాలక సంస్థలో చేర్చాలి

- మంచినీటి ఎద్దడితో సతమతమవుతున్న కాలనీవాసులు
- వాటర్ బిల్లులు చెల్లించలేక కూలీల గోస



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 సమయం న్యూస్.:** శేరిలింగంపల్లి 106 డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ నిరుపేదల కోసం రాజీవ్ గృహకల్ప ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసింది, ఇదే అతనుగా భావించిన కొంతమంది ఇతర జిల్లాల నుండి వచ్చి కొన్ని ఇండ్లను కబ్జాలకు గురిచేసింది, వీళ్ళ పేరు పైన కనీసం పట్టా సర్టిఫికెట్ రాలేవని తేల్చి చెప్పవచ్చు, ఇటీవల నీటి కొరత ఏర్పడడంతో కాలనీవాసులకు ఇబ్బందులు ఎదు-రయ్య అవకాశం ఉందని తెలుస్తుంది, హైదరాబాద్ నగరపాలక సంస్థలో రాజీవ్ గృహకల్పను కలుపుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు, ఇక్కడ నూతనంగా నగరపాలక జిహెచ్ఎంసి సిబ్బంది వాటర్ విడుదల చేయడానికి, ప్రభుత్వం బాధ్యతలు వహించి ప్రజల గోడు వినాలని విజ్ఞప్తి చేస్తుంది, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇలాంటి సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని కాలనీవాసులు స్పష్టంగా తెలిపారు, స్థానికంగా ఇక్కడ ఉన్న కూలి ప్రజలు వాటర్ బిల్లులు కట్టలేక సతమతం అవుతున్నారని ప్రభుత్వమే వాటర్ బిల్లులను భరించాలాని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. 82 బ్లాక్ లలో ఉన్న ప్రజల సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# విద్యా ప్రమాణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 16( సమయం న్యూస్).:** మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల విద్యా శాఖ,ఇంటర్మీడియట్ విద్య,సంక్షేమ,గురుకుల పాఠశాలల అధికారులతో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ,గురుకుల పాఠశాలలు,వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. మౌలిక వసతులు టాయిలెట్ లు,విద్యుత్,త్రాగు నీరు సౌకర్యం తదితరకనీస సౌకర్యాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు .విద్యాసంస్థల్లో ప్రవేశాల పై చర్చించారు . APAAR ఐడి (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ను విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని, తల్లిదండ్రుల ఆధార్ కు వారి పిల్లలల ఆధార్ కార్డు లో అడ్రస్, పేరు వంటివి సరిగ్గా లేకుండా వేరుగా ఉంటే సరి చేయించుకొని అపార్ ఐడిని విద్యార్థులందరూ కచ్చితంగా జనరేషన్ చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలలో కళాశాలలో సీసీటీవీలు ఎన్నున్నాయి ఎనీ పనిచేస్తున్నాయని, ఆర్.ఓ. వాటర్ ప్లాంట్లు, కంప్యూటర్లు, బిల్డింగ్ రిపేర్లు, విద్యుత్ టాయిలెట్లు వంటి వాటిని ఎంఈవో లు, ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కేజీబివి, రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో హెల్త్ చెకప్ లు అయినాయా అని సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్.ఎ-1, ఎఫ్.ఎ-2 పరీక్షలు, విద్యార్థులకు వచ్చిన మార్కుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 22 నుంచి నిర్వహించేటపెన్ ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారుఅన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు, ఎంఈవో లు, ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులు వర్ధిల్లాలి.

## సమాన విద్య సాధ్యం చేయాలి.

- ( చదువులమ్మ చైతన్యయాత్ర పాటల ఆవిష్కరణ సభలో వక్తలు.. )
- ప్రభుత్వాలతో పాటు తల్లిదండ్రుల్లో మార్పు రావాలి..
- నిర్బంధ ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం చట్టాలు చేయాలి..
- కార్పొరేట్ విద్యా సంప్రదాయాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించాలి..
- ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించాలి.. సామాన్యులకు విద్య అందాలి..
- పీఎం పిల్లలైనా, రైతు బిడ్డలైనా ఒకే బడిలో చదవాలి..
- ఆన్ టీవీ ఆధ్వర్యంలో చైతన్యం రగిల్చే పాటలు రావడం ముదావహం..
- చదువును వ్యాపారంగా మార్చడం భావితరాలకు పెను ప్రమాదం..
- బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అంగరంగ వైభవంగా కార్యక్రమం..
- హాజరైన ప్రముఖులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు..




**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :(సమయం న్యూస్**

సరస్వతి దేవిని చదువుల తల్లిగా భావిస్తాం.. అలాంటి తల్లిని అమ్ముకుంటున్నాం.. అలాంటి తల్లిని బజార్లో పెడుతున్నాం.. అలాంటి తల్లి పేరుచెప్పుకుని వ్యాపారం చేస్తున్నాం.. నిరుపేద, సామాన్య, మధ్యతరగతి పిల్లల భవిష్యత్తును ఫణంగా పెడుతున్నాం.. ఈ దారుణాలు దేనికి దారితీస్తున్నాయి.. రాబోవు తరాలకు ఎలాంటి మార్గదర్శకాలు అందుతున్నాయి.. ఒకప్పుడు చదువు అంటే సంస్కారం, విజ్ఞానం కోసం అనేవాళ్ళు.. ఇప్పుడు చదువు అంటే స్టేటస్, చదువు అంటే ఒక గారడీ, చదువు అంటే ఒక వ్యాపారాత్మకం అయిపోయింది.. ప్రభుత్వాలు కార్పొరేట్ కు అమ్ముడుపోయింది.. ప్రభుత్వ విద్యా వ్యవస్థ అట్టడుగుకు కూరుకుపోయింది.. పిల్లల చదువులకోసం తల్లిదండ్రులు రక్తం చిందిస్తున్నారు.. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు జలగల్లా పట్టి పీడిస్తున్నాయి.. కేవలం ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయి.. ఇక ఎన్నికైన ప్రభుత్వాలు సైతం వారికి తమవంతు సహకారం అందిస్తున్నాయి.. ఈ దయనీయ, దుర్మార్గమైన పరిస్థితులు మారాలనే ఉన్నతాశయంతో ఎస్.బీ.ఎన్. చారి ఆధ్వర్యంలో ఆన్ టీవీ సారధ్యంలో ప్రభుత్వ బడుల పునరుద్ధరణకు ఒక మహోన్నతమైన కార్యక్రమం రూపుదిద్దుకుంది.. ఆ కోవలోనే ప్రజలను చైతన్యం చేస్తూ సులువుగా అర్ధం అయ్యేలా ఒక పది పాటలు ఆవిష్కరణ జరిగింది.. సంగీతం, సాహిత్యం అనేవి ఎంతో విజయవంతంగా ప్రజల మనస్సుల్లో చొరబడతాయి.. అందుకే ఈ ప్రక్రియతో తమ పోరాటాన్ని మొదలు పెట్టామని నిర్వాహకులు తెలిపారు.. ఈ కార్యక్రమానికి మేధావులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు హాజరై తమ ఆశీస్సులు అందజేశారు..

భారతీయ విద్యార్ధి రిజర్వేషన్ సమితి, ఆన్ టీవీ సంయుక్త ఆధ్వర్యంలో చదువులమ్మ చైతన్య యాత్ర పేరుతో ఒక విన్నూత్న కార్యక్రమం జరిగింది.. నగరంలోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఈ కార్యక్రమానికి వేదికైంది.. ఈ కార్యక్రమంలో తొలి అడుగుగా చైతన్యవంతమైన 10 పాటలను ఆవిష్కరించారు.. ఏ.ఎస్. రెడ్డి సంగీత సారధ్యంలో ఆన్ టీవీ అధినేత ఎస్.బీ.ఎన్. చారి (బాలు) విరచించిన పాటలు ఆలోచింపజేశాలా ఉన్నాయి.. ఆహుతులను ఆకట్టుకున్నాయి.. చావువు యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పాయి.. ప్రభుత్వ బదులు ఎందుకు బ్రతకాలో.. కార్పొరేట్ విద్యావ్యవస్థ ఎలా పీక్కుతింటోందో..? సామాన్య, మధ్యతరగతి, పేద విద్యార్థుల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో..? తల్లిదండ్రులు, ప్రభుత్వాల కర్తవ్యం ఏమిటో..? తెలియజెప్పేలా సాహిత్యం సాగింది.. మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, సంఘసేవకులు నక్కా శ్రీనివాస్ యాదవ్, తదితర ప్రముఖుల చేతుల మీదుగా పాటల సీడీ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.. ఒక్కో పాట ఒక్కో ఆణిముత్యం అంటూ వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు.. ఈ పాడిపాటలే కాకుండా శతాధిక పాటలు విడుదలచేసే ప్రయత్నం చేస్తున్నామని నిర్వాహకులు ప్రకటించారు.. హాజరైన వక్తలు విద్య, దాని ప్రాముఖ్యత, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ, ప్రభుత్వాలు, తల్లిదండ్రుల కర్తవ్యం తదితర అంశాలపై కూలంకుషంగా ప్రసంగించారు..

ముఖ్యంగా కనీసం 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు సమాన విద్య అందించాలని రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు సూచించారు.. పాలక ప్రభుత్వాలు మరింత దృష్టిపెట్టి ప్రభుత్వ విద్యను కాపాడాలని మధు యాష్కీ అన్నారు.. కార్పొరేట్ కల్చర్ కు చరమగీతం పాడాలని విష్ణు కిషోర్, ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు మెరుగు పరచాలని బీవీఆర్ రావు, ప్రైవేట్ విద్యా విధానం సరైంది కాదని ఏ.ఎస్. రెడ్డి తదితరులు అన్నారు.. మరీ ముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయం ఉచితంగా వుండాలని సంఘ సేవకులు నక్కా శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.. తల్లిదండ్రుల్లో మార్పురావాలని కడారి శ్రీనివాస్ చెప్పగా.. ప్రభుత్వాల్లో ఖచ్చితంగా మార్పురావాలని మిగతా వక్తలు ముక్తకంఠంతో అన్నారు.. తాను చివరి శ్వాస వరకు ప్రభుత్వ బడులను పునర్నిర్మించేంతవరకు, ప్రభుత్వ చదువులమ్మ తలెత్తుకుని చూసేవరకు, కార్పొరేట్ విద్యా వ్యవస్థ అనే రక్కసిని తరిమికొట్టేవరకు పోరాడతానని ఆన్ టీవీ అధినేత ఎస్.బీ.ఎన్. చారి చెబుతూ.. తన వెన్నంటి ఉండేవారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.. ముమ్మందు మరిన్ని విశిష్ట కార్యక్రమా లు చేబడతానని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బివిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ పవన్ కుమార్, కోఆర్డినేటర్ జెల్లా శ్రీనివాస్, సైదులు యాదవ్, కడారి శ్రీనివాస్, చైతన్య రాజు, మిలిటరీ మల్లేశం, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, రాధాకృష్ణ, దినేష్, శంకరాచారి, విద్యాభిమానులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్,హన్వాడ మండలంలలో కలెక్టర్ విస్తృత పర్యటన

- గండీడ్ మండలం లో బి.సి.వసతి గృహం,ద
- గిరిజన సంక్షేమ శాఖ మినీ గురుకుల పాఠశాల,అంగన్ వాడి కేంద్రాలు
- తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ ( గుండెడ్) సెప్టెంబర్ 16( సమయం న్యూస్). :** ప్రభుత్వ బి.సి.బాలుర వసతి గృహం అదనపు తరగతి గదులు అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయుటకు అంచనాలు రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు .మంగళవారం జిల్లా కలెక్టర్ గండీడ్ మండలం లో పర్యటించారు. మండల కేంద్రం లో ప్రభుత్వ బి. సి.బాలుర వసతి గృహాన్ని,గిరిజన సంక్షేమ మినీ గురుకుల పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహంలో వంట గది,స్టోర్ రూమ్,డార్మిటరీ పరిశీలించి సమస్యలు ఉన్నాయా తెలుసుకున్నారువసతి గృహం పక్కనే అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు నిర్మించి అసంపూర్తిగా వదిలివేసిన భవనం ను కలెక్టర్ పరిశీలించారు. 2017 సంవత్సరం లో అదనపు తరగతి గదులను నిర్మించి ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ తదితర పనులు పూర్తి కాక అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని బి.సి.అభివృద్ధి అధికారిని వివరించారు. అసంపూర్తి పనులు పూర్తి చేయుటకు అంచనా ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు మండలంలో గిరిజన సంక్షేమ మినీ గురుకుల బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టోర్ రూం ను పరిశీలించారు వంటగది పరిశీలించారు వంట గదిలో మధ్యాహ్న భోజనం కు వండిన భోజనాన్ని పరిశీలించి పప్పు, చారు ఒకటే లాగా ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఉదయం మెనూ ప్రకారం పెట్టారా? అని అడిగారు మెనూ ప్రకారం ఉదయం ఇడ్లీ కి బదులుగా టమాటా రైస్ పెట్టారని హెడ్ మాస్టర్ వివరించారు ఇడ్లీ పిండి లేనందున సరఫరా కానందున టమోటా రైస్ పెట్టినట్లు తెలిపారు పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది జాగ్రత్తగా పరిశుభ్రంగా ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని ఆదేశించారు ఐదవ తరగతి గదిలోకి వెళ్ళి పాఠశాలలో బోధన, కల్పిస్తున్న మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజనం పై విద్యార్థులను కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. హెల్త్ చెకప్ గురించి వాకబు చేశారు టాయిలెట్స్ ఉన్నాయా ? ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని అడిగింది.

ఎం.పి.డి. ఓ.ను పర్యవేక్షణ చేయాలని సూచించారు

గండిడ్ మండలం పగిడియాల గ్రామంలో పల్లె దవాఖాన, ఆయుష్ ఆరోగ్య మందిరం, అంగన్వాడి కేంద్రంలను ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు పల్లె దవాఖాన సందర్శించి ఆశా వర్కర్స్ తో పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. ఈ.డి. డి, ఓ.పి నమోదు పరిశీలించారు. గర్భిణీ లు, మాతా శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతా,శిశు సంరక్షణ,గర్భిణీ స్త్రీల చెకప్,హై రిస్క్ కేసుల చికిత్స తదితర అంశాలపై వారికి అవగాహన కలిగించాలి అన్నారు అదే విధంగా రక్త హీనత ఉన్న మహిళలకు కూడా ప్రత్యేక శ్రద్ధ కనపరచి చికిత్స అందించాలని అన్నారు. అనంతరం పూర్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీకేంద్రం 1 % అంగన్వాడీకేంద్రం 2ని తనిఖీ చేశారు. అంగన్వాడీ.1 లోని మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు అని అడిగారు మొత్తం 15 మంది పిల్లలు ఉన్నారు అంగన్వాడీ.2 లోని మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు? తెలుసుకున్నారు మొత్తం 20 మంది పిల్లలు ఉన్నారు అని, రెండు అంగన్వాడి కేంద్రాలు ఒకే చోట నిర్వహణ గురించి పరిశీలించి సూచనలు చేశారు గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు?, వాళ్లకు ఈ రోజు గుడ్లు పెట్టారా? అని అడిగారు పిల్లలకు,గర్భిణీ ,బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అందచేయాలని,వారి బరువు,ఎత్తు పర్యవేక్షణ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. హన్వాడ మండలం లో పర్యటించిన కలెక్టర్

హన్వాడ మండలం లో కోతులాబాద్ గ్రామం పి.హెచ్.సి.ని, రామన్న పల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలించారు పి.హెచ్.సి.లో ఓ.పి.నమోదు. ఎటువంటి కేసులు వస్తున్నాయి మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు జ్వరం,దగ్గు,జలుబు ఒళ్ళు నొప్పుల తో వస్తున్నారు అని తెలిపారు. ఈనెల డెంగ్యూ కేసులు ఏమైనా వచ్చాయా అని అడిగారు, ఆసుపత్రిలో మందులు మందుల గది, ల్యాబ్ రూం ను పరిశీలించారు అనంతరం రామన్నపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి పై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సమీక్షించారు. కలెక్టర్ వెంట బి. సి.అభివృద్ధి అధికారిణి ఇందిర,మండల,గ్రామ అధికారులు తదితరులు ఉన్నార

# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్

2027 వరకు కొనసాగనున్న ఒప్పందం
ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐకి రూ. 4.5 కోట్లు చెల్లింపు
బెట్టింగ్ యాప్‌లపై నిషేధంతో డ్రీమ్11తో ఒప్పందం రద్దు
ప్రస్తుతం స్పాన్సర్ లేకుండానే ఆడుతున్న పురుషుల, మహిళల జట్లు




టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు ?4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన ?4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు. స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్‌లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజెస్ , ఫ్యాన్లు, మిక్సర్‌ల వంటి గృహోపకరణాలు (ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్), బీమా వంటివి ఉన్నాయి.



## ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ గెలవడం పక్కా


### షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు

దేశ మంతట కూడా భారత్, పాక్ ల మధ్య మ్యాచ్ కోసం నరాలు తెగె ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా ఆపరేషన్ సిందూర్ తర్వాత చిరకాల ప్రత్యర్థితో జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ కు మరింత హైవోల్టేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే భారత్ లో దీనిపై పెద్ద రాజకీయా దుమారం చెలరేగుతుంది. పహల్గంలో మనదేశపౌరుల్ని మతం అడిగి మరీ చంపిన దాయాదికి పాక్ కు చెందిన వారితో మ్యాచ్ అవసరమా అంటూ కూడా అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ బాధితులు సైతం ఈ మ్యాచ్ పై తమ వ్యతిరేకతను చాటు తున్నారు. మరోవైపు దీనిపై భారత్ ఆడకుంటే.. పాయింట్స్ పాక్ కు వెళ్లిపోతాయని క్రీడల మంత్రి క్లారిటీ సైతం ఇచ్చారు. మరోవైపు పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసియాకప్ పై తన స్టైల్ లో కామెంట్లు చేస్తున్నాడు. ఇప్పటికే ఈమ్యాచ్ కోసం టికెట్లు అమ్ముడు పోలేదంటూ కూడా వస్తున్న ప్రచారంను కొట్టిపారేశారు. తాజాగా.. మరోసారి ఈ మ్యాచ్ లో భారత్ గెలవడం పక్కా అంటూ జోస్యం చెప్పారు. ఈ మ్యాచ్‌లో ఒక షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ఒకవైపు ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా కన్పిస్తుందన్నాడు. పాక్ ను ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడాలని చూస్తుందని అన్నాడు. విరాట్ కోహ్లిలేకపోవడం ఒక రకంగా పాక్ కు కలిసి వస్తుందని మిస్బా మరో వ్యాఖ్యత మాట్లాడగా.. దీన్ని అక్తర్ ఖండించాడు. భారత్ కనుక మొదట్లో వికెట్లు కొల్పోతే.. పాక్ కు విజయ అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లే అని అక్తర్ అన్నాడు. అంతే కాకుండా.. భారత మిడిలార్డర్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు.

## గంభీర్‌కు నచ్చినోడే టీమిండియాకు ఆడుతాడు

### మాజీ క్రికెటర్ మనోజ్ తీవారి కీలక వ్యాఖ్య

టీమిండియాపై పూర్తి ఆధిపత్యం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌దే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అతను హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో చోటు చేసుకుంటున్న మార్పులే ఇందుకు నిదర్శనం. జట్టు ఎంపిక నుంచి మైదానంలో అనుసరించాల్సిన వ్యూహాల వరకు అన్నీ గంభీరే నిర్ణయాలు తీసుకుంటున్నాడు. గంభీర్ ఆధిపత్యం తట్టుకోలేక సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరిగా జట్టుకు దూరమవుతున్నారనే వాదన కూడా ఉంది.తాజాగా ఈ వాదనకు బలం చేకూర్చేలా మాజీ క్రికెటర్ మనోజ్ తీవారి కీలక వ్యాఖ్యలు చేశాడు. గంభీర్‌కు నచ్చిన ఆటగాడే కెప్టెన్‌గా ఉంటాడని స్పష్టం చేశాడు. టీ20 జట్టులోకి శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ ఇవ్వడం, వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పడం గంభీర్ నిర్ణయమేనన్నాడు. శుభ్‌మన్ గిల్ కోసం అద్భుతంగా ఆడుతున్న సంజూ-అభిషేక్ శర్మ జోడీని విడదీసాడని అభిప్రాయపడ్డాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడే. ఇప్పటికే తన సత్తా ఏంటో చూపించాడు. ఐపీఎల్‌లో కూడా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. కెప్టెన్‌గా కూడా తన సామర్థ్యాన్ని చాటుకున్నాడు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా మరింత బాధ్యత తీసుకున్నాడు. కానీ శుభ్‌మన్ గిల్ కంటే ముందు జింబాబ్వే పర్యటనలో అభిషేక్ శర్మ-సంజూ శాంసన్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. బంగ్లాదేశ్‌పై అద్భుతమైన ఆరంభాలు అందించారు. ఓ క్రికెట్ అభిమానిగా ఊహకు కూడా అందని బ్యాటింగ్ అప్రోచ్‌తో చెలరేగారు. వారి కారణంగా టీ20ల్లో గతంలో ఎన్నడూ లేని బ్యాటింగ్ అప్రోచ్‌ను చూశాం. ఈ ఇద్దరూ ఆటగాళ్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో అదిరిపోయే ఆరంభాలు అందించారు. ఇద్దరూ అసాధారణ ప్రదర్శనతో సెంచరీలు బాదారు. అలాంటి జోడీని విడదీసి శుభ్‌మన్ గిల్‌ను తీసుకురావాల్సిన అవసరం ఏం ఉంది? ఇందుకు కారణం ఏంటో అందరికి తెలిసిందే. ఇది ఓపెన్ సీక్రెట్. తన మాటను వినే కెప్టెన్లను మాత్రమే జట్టులో ఉండాలని గంభీర్ కోరుకుంటాడు.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు. ఏడాది తర్వాత టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్.. యూఏఈతో తొలి మ్యాచ్‌లో తన శైలికి భిన్నంగా బ్యాటింగ్ చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి దూకుడుగా ఆడి భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కూడా గిల్ అదే అప్రోచ్‌ను కొనసాగించాడు. కానీ త్వరగానే ఔటయ్యాడు. మరోవైపు సంజూ శాంసన్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అభిషేక్ శర్మ రెండు ఇన్నింగ్స్‌ల్లో విధ్వంసకర బ్యాటింగ్‌తో



దుమ్మురేపాడు. సిక్సర్ల మోత మోగించాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్ 4 బెర్త్‌ను దక్కించుకుంది. ఒమన్‌తో శుక్రవారం ఆఖరి మ్యాచ్ ఆడనుంది.



## పాంటింగ్ ఫేక్ కామెంట్స్ వైరల్

ఆసికప్ 2025 టోర్నీలో భారత్-పాక్ మ్యాచ్ ఫలితం కంటే.. షేక్ హ్యాండ్ వివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో కనీస పోటీ ఇవ్వలేకపోయిన పాకిస్థాన్.. తమ చెత్తాటను విశ్లేషించుకోవాల్సింది పోయి భారత ఆటగాళు షేక్ హ్యాండ్ ఇవ్వలేదని గగ్గోలు పెడుతోంది. ఇప్పటికే ఈ వ్యవహారంపై ఐసీసీకి ఫిర్యాదు చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ).. భారత జట్టుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.అంతేకాకుండా టాస్ సమయంలో భారత కెప్టెన్‌ను షేక్ హ్యాండ్ ఇవ్వదని మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ తమ కెప్టెన్‌కు చెప్పాడని, అతన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. లేకపోతే టోర్నీ నుంచి వైదొలుగుతామని కూడా హెచ్చరించింది. అయితే ఈ వివాదంలోకి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌ను పాకిస్థాన్ నెటిజన్లు లాగారు. షేక్ హ్యాండ్ వివాదంలో భారత్‌ను తప్పుబట్టాడని సోషల్ మీడియా వేదికగా ఫేక్ ప్రచారానికి తెరలేపారు.'పాకిస్థాన్‌పై సాంకేతికంగా భారత్ గెలిచినా.. క్రీడాస్ఫూర్తిని మరిచి షేక్ హ్యాండ్ ఇవ్వకుండా నైతిక ఓటమిని మూటగట్టుకుంది. ఓడినా.. పాక్ ఆటగాళ్లు నిఖార్చయిన యోధులు'అని రికీ పాంటింగ్ స్కై స్పోర్ట్స్‌తో అన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని రికీ పాంటింగ్ ఖండించాడు. ఆసియా కప్ 2025 గురించి తాను ఒక్క మాట కూడా మాట్లాడలేదని సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశాడు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా తన పేరిట ప్రచారం అవుతున్న వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని పేర్కొన్నాడు.'నేను మాట్లాడని విషయాలు అన్నట్లు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. నిజానికి ఆసియా కప్ టోర్నీ గురించి నేను ఎక్కడా మాట్లాడలేదు. అందరూ ఈ విషయాన్ని గమనించాలి.'అని రికీ పాంటింగ్ ట్వీట్ చేశాడు. స్కై స్పోర్ట్స్ కామెంట్రీ ప్యానెల్‌లో తాను లేనని కూడా స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన టీమిండియా.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్-4కు అర్హత సాధించింది. మరోవైపు పాకిస్థాన్ భవితవ్యంపై యూఏఈపై ఆధారపడి ఉంది. బుధవారం యూఏఈతో పాక్ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే గ్రూప్-ఏ నుంచి రెండో టీమ్‌గా సూపర్-4కు చేరుతుంది. ఒకవేళ పాక్ సూపర్ -4 చేరితే.. ఆదివారం మరోసారి భారత్‌తో తలపడుతుంది.

## హాంకాంగ్‌ను చిత్తు చేసిన లంక



ఆసియాకప్ లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని సాధించి, టోర్నీలో సూపర్-4కి మరింత చేరువైంది. సోమవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై 4 వికెట్లతో కాస్త చెమటోడ్చి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖత్ ఖాన్ సూపర్బ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 52 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దుష్మంత చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ ను లంక.. 18.5 ఓవర్లలో 6 వికెట్లకు 153 పరుగులు చేసి, పూర్తి చేసింది. ఓపెనర్ పతుమ్ నిసాంక అద్భుత అర్ధ సెంచరీ (44 బంతుల్లో 68, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తాచాటి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో యాసిమ్ ముర్తుజా కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫలితంతో మూడు మ్యాచ్ ల్లోనూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి ఔట్ అయింది. గ్రూప్-బిలో సూపర్-4కి చేరేందుకు లంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ లకు చాన్స్ ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ మంచి బ్యాటింగ్ పనితీరును ప్రదర్శించింది. ముఖ్యంగా ఓపెనర్లు జీషాన్ అలీ (23), అన్షీ రాత్ (48) చక్కని పునాది వేశారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 41 పరుగులు జోడించారు. ఆ తర్వాత నిజఖత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, 36 బంతుల్లోనే ఫిఫ్టీ బాదాడు. అన్షీ కూడా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు వేగంగానే కదిలింది. అయితే కీలక దశలో లంక బౌలర్లు వికెట్లు తీయడంతో హాంకాంగ్ భారీ స్కోరు చేయలేక పోయింది.

పసికూన హాంకాంగ్ పై ఓ మాదిరి ఛేజ్ చేయడానికి లంక తడబడింది. ఆరు వికెట్లను కోల్పోయి, టార్గెట్ ను ఛేదించింది. ఆరంభంలోనే కుశాల్ మెండిస్ (11), కమిల్ మిషారా (19) ఔటైనా, కుశాల్ పెరీరా (20)తో చక్కని భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రౌండ్ కు నలువైపులా బౌండరీలు బాదుతూ, వేగంగా పరుగులు సాధించాడు. ఈక్రమంలో 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుని, ఔటయ్యాడు. ఈ దశలో వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా, దసున్ షణక (6 నాటౌట్), వనిందు హసరంగా (20 నాటౌట్) కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ వేగంగా ఆడి ఏడో వికెట్ కు కీలకమైన 26 పరుగులు జోడించి, జట్టును ఒడ్డున పడేశారు. నిసాంకకు ప్లేయర్ ఆఫ్ దమ్యాచ్ అవార్డు దక్కింది. మంగళవారం ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఆఫ్ఘాన్ గెలిచినట్లయితే లంకతోపాటు ఆఫ్ఘాన్ జట్టు కూడా సూపర్-4కి చేరుకుంటుంది. ఒకవేళ బంగ్లా గెలిస్తే, లంక-ఆఫ్ఘనిస్థాన్ మ్యాచ్ ఫలితం తేలే వరకు ఆగాల్సి ఉంటుంది.

# ఓజి విడుదలకు ముందే సెన్సేషన్

## ఆస్ట్రేలియా, అమెరికాలో భారీగా బుకింగ్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఓజిపై క్రేజు రోజుకూ ఆకాశాన్ని తాకుతోంది. టీజర్, గ్లింప్స్, పోస్టర్లు, పాటలు అంటూ వచ్చిన ప్రతి అప్డేట్‌కి భారీ రెస్పాన్స్ రావడం చూస్తుంటే, ఈ సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్‌లో ఉందో స్పష్టమవుతోంది. తెలుగులోనే కాకుండా, విదేశాల్లోనూ క్షఏ ఫీవర్ జోరుగా నడుస్తోంది. ఆస్ట్రేలియాలోని ప్రముఖ మెల్‌బోర్న్ థియేటర్‌లో టికెట్లు- నిమిషాల్లోనే సేల్ కావడం సినిమాపై భారీ అంచనాలను స్పష్టం చేస్తోంది. డిమాండ్ పెరగడంతో థియేటర్ యాజమాన్యం అదనపు షోలు ఎ÷-లాన్ చేస్తోంది. ఓ తెలుగు సినిమా అంత త్వరగా విదేశాల్లో టికెట్లు- అమ్ముడవడం చాలా అరుదైన విషయమే. అమెరికాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. అక్కడి తెలుగు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో ఓ రేంజ్‌లో వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. ఇండియాలోనూ సినిమాపై మాస్ లెవెల్‌లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోకి భారీ రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ట్రైలర్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం మేరకు -ట్రైలర్‌ను సెప్టెంబర్ 18 లేదా 20న విడుదల చేయనున్నారు. దర్శకుడు సుజీత్ ప్రస్తుతం ట్రైలర్ కట్ మీద పూర్తి ఫోకస్ పెడుతున్నాడట. ఈ మూవీని అత్యాధునిక -టె-క్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు. -ట్రైలర్ నుంచి థియేటర్ రిలీజ్ వరకూ ప్రమోషనల్ స్ట్రాటజీ అంతా పక్కా ప్లాన్‌తో చేస్తున్నారు. సెప్టెంబర్ 25 వరల్డ్‌వైడ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. దసరా సీజన్‌ను టార్గెట్ చేస్తూ రిలీజ్ చేయడం, సినిమాకు కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ దసరాకి బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతోంది.





# ప్రమోషన్స్‌లో బిజీగా ప్రియాంక అరుళ్

టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజి'. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర

పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎ÷-లాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూలు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.




# ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ

## జత కుదరిందంటూ మూవీ టాక్

జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు- సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు. ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండవ పెద్ద చిత్రం కావడం విశేషం. సినిమా హిస్టరీ బుక్స్

కాంతారా' ఫేం రిషబ్ శెట్టి హనుమంతుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ప్రభాస్ అభిమానులు ఆయన ఈ కొత్త సినిమాతో మరోసారి భారీ విజయాన్ని అందిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రారంభం కాగానే మరిన్ని అధికారిక వివరాలు వెలువడే అవకాశముంది.



# మిరాయ్..మహాబలుడు కాపీయా

## తాజా వివాదం చక్కర్లు

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు-, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు.అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీవట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కీకి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు 'మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్' ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రూ.400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉన్నాయని ప్రశంసించారు. మంచు మనోజ్ విలన్‌గా నటించడం తప్పు అనుకున్నానని, కానీ సినిమా చూసిన తర్వాత తనకే తానే చెంపదెబ్బలు కొట్టుకున్నానని సరదాగా టీ-÷-వట్ చేశారు. మొత్తానికి 'మిరాయ్' బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టిస్తూనే, కాపీ వివాదంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## ఆకట్టుకుంటున్న రాశి ఖన్నా!

ప్రముఖ యంగ్ హీరోయిన్ రాశి ఖన్నా గురించి పరిచయాల ప్రత్యేకంగా అవసరం లేదు.. విలక్షణమైన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ మెప్పిస్తుంది. ఒకవైపు హీరోయిన్ గానే కాకుండా మరొకవైపు డెవిల్ పాత్రలతో కూడా ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తనకంటూ ఒక మంచి మార్క్ క్రియేట్ చేసుకున్న ఈ చిన్నది.. తొలిసారి తెలుగులో అవసరాల శ్రీనివాస్ తొలి దర్శకత్వంలో వచ్చిన 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో ఇండస్ట్రీకి హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత అక్కినేని ఫ్యామిలీ ప్రెస్టేజియస్ మూవీ గా వచ్చిన 'మనం' సినిమాలో అతిథి పాత్రలో నటించి ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఈమె.. జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీం, హైపర్, జైలవకుశ, రాజా ది గ్రేట్, వెంకీమామ, ప్రతిరోజు పండగే, వరల్డ్ ఫేమస్ లవర్ ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగులో చాలా చిత్రాలలోనే నటించింది. తెలుగులోనే కాదు తమిళంలో కూడా సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించిన రాశి కన్నా.. మూడు వెబ్ సిరీస్లలో కూడా నటించిన విషయం తెలిసిందే. ఇకపోతే 2014లో వచ్చిన ఊహలు గుసగుసలాడే సినిమాతో ఉత్తమ తొలి నటిగా సైమా అవార్డు అందుకుంది. ఇకపోతే గత ఏడాది తమిళ్, హిందీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఈ ఏడాది పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన శ్రీ లీల హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో తాను నటిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్ నుండి ఒక ఫోటోని షేర్ చేస్తూ పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది రాశి ఖన్నా.



# మళయాల స్టార్ మోహన్‌లాల్ వృషభ

## 18న విడుదల కానున్న టీజర్

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'వృషభ'. ఈ సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్. వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు- టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 18న విడుదల చేయనున్నట్లు- తెలిపారు. ఈ సినిమా కథ పురాణాల నేపథ్యంలో, తండ్రీకొడుకుల మధ్య సాగే భావోద్వేగపూరిత పోరాటంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మోహన్‌లాల్ యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నంద కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, మలయాళ భాషల్లో ఏకకాలంలో నిర్మిస్తున్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉండాలి

● నోడల్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, (సమయం న్యూస్) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గహోఉప ఎన్నికనుసజావుగా, సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా ఎన్నికల నోడల్ అధికారులు సర్వ సన్నద్ధంగాఉ ఒడాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు.మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారి నోడల్ అధికారులతో ప్రాథమిక సన్నాహక సమావేశం నిర్వహించారు.మ్యాన్ పవర్, ఈవిఎం, వివి ప్యాట్ రవాణా, శిక్షణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ప్రవర్తన నియమావళి, శాంతి భద్రతలు, వల్నరబులిటీమ్యాపింగ్, జిల్లా సెక్యూరిటీ ప్లాన్, వ్యయ పర్యవేక్షణ,హో మీడియా కమ్యూనికేషన్, ఫిర్యాదుల పరిష్కారం, లైవ్ వెబ్ కాస్ట్, ఎస్.ఎం.ఎస్ మానిటరింగ్, కమ్యూనికేషన్ప్లాన్, స్వీప్ యాక్టివిటీస్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సన్నద్ధతనుసంబంధిత నోడల్ అధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లనుహోమ్యాన్ పవర్ జాబితాలో ఉండకుండా చూడాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా ఓటర్ల అవగాహన కార్యక్రమాల కోసం EVM, VVPAT లను సిద్ధం చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలోకేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక సదుపాయాలు ఉ ఒడేలాచూడాలన్నారు.స్వీప్ (SVEEP) కార్యకలాపాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్లను స్వీప్ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. మీడియా కమ్యూనికేషన్ కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలప్రకారం నోడల్ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కమిషనర్ తెలిపారు. వారం రోజుల తర్వాత మరోసారి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తానని, నోడల్ అధికారులు తమ సన్నద్ధతనుతెలిపే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సమావేశానికిహాజరు కావాలని తెలిపారు.సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, శ్రీనివాస్ రెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ బోరడే, రవి కిరణ్, అదనపు కమిషనర్లుఅలివేలు మంగతాయారు, కె.వేణు గోపాల్,గీతా రాధిక, విజిలెన్స్ ఏ.ఎస్.పిహెర్షన్, CVO డాక్టర్ అబ్దుల్ వకీల్, పి.ఆర్. ఎం. దశరథం తదితరులు హాజరయ్యారు.

# ఇండోర్ లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ను సందర్శించిన మేయర్ కార్పొరేటర్లు అధికారులు.

● గ్యాస్ తయారీ అనంతర వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ



**వరంగల్ సెప్టెంబర్16( సమయం న్యూస్) :** స్టడీ టూర్ లో భాగం గా ఇండోర్ లో పర్యటిస్తున్న మేయర్ కార్పొరేటర్లు అధికారుల బృందం మంగళవారం ఇండోర్ లో సుమారు 15 ఎకరాల్లో నిర్మించిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ యూనిట్ ను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్ లు అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా ప్లాంట్ ను పర్యవేక్షిస్తున్న అక్కడి అధికారులు ప్లాంట్ నిర్వహణ తీరును తెలియజేస్తూ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సి బి పి) యందు 550 టన్నుల తడి చెత్తను పిపిపి మోడ్ ద్వారా కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) గా మార్చడం జరుగుతుందని, దాదాపు ప్రతిరోజు 17 వేల కిలోల బయో గ్యాస్ ఉత్పత్తి అవుతుందని, 15 ఎకరాల్లో ప్లాంటును ఏర్పాటు చేసి సేకరించిన తడి చెత్త ను వివిధ రకాల పద్ధతుల ద్వారా బయోగ్యాస్ గా మార్చి ఉత్పతి చేసిన గ్యాస్ ను వారి యొక్క రవాణా వాహనాలకు, పరిశ్రమ లకు, గృహాల వినియోగానికి పంపించడం జరుగుతుందని బయోగ్యాస్ అనంతరం మిగిలిపోయిన చెత్త (సాలిడ్ వేస్ట్) ను కంపోస్ట్ గా మార్చి అట్టి ఎరువును కూడా విక్రయించడం జరుగుతుందని ప్లాంట్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రీజ్వానా మసూద్ షమీమ్ వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ లు సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి ఎస్ ఈ సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

● కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ

● తెలంగాణ మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ సెప్టెంబర్ 16( సమయం న్యూస్)** విద్యార్థుల అభ్యసన స్థాయి తక్కువగా ఉందని, అభ్యసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.

మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోని ఏడు, ఎనిమిది, పదో తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టుకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రి మిడ్లైన్ టెస్ట్ పరిశీలించారు. విద్యార్థుల ప్రవర్తన రీతి ఎలా ఉంటుందని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ శ్రీధర్, తదితరులతోపాటు పాఠశాల ప్రిన్సిపల్ అనితా కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# బతుకమ్మ పండుగ నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు

● బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

● ప్రధాన కార్యాలయం లో ఏర్పాట్ల పై సమీక్ష.

● వెయ్యి స్థంభాల ఆలయం లో బతుకమ్మ ఏర్పాట్ల పై పరిశీలన.



**వరంగల్ సెప్టెంబర్16( సమయం న్యూస్). :** బతుకమ్మ పండుగ నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఇంజనీరింగ్ సానిటేషన్ అధికారులతో బతుకమ్మ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈసందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లోని హన్మకొండ లో 26 ప్రాంతాల్లో వరంగల్ పరిధి లో 20 ప్రాంతాలను బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడానికి ఇప్పటికే గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ లో భాగం గా బతుకమ్మ ఆడుకునే ప్రాంతాలను శుభ్రం గా ఉంచడం తో పాటు విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని బుధవారం నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవం (తెలంగాణ విమోచన దినం)సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో మేయర్ జెండా ను ఎగురవేస్తారని అందుకు అనుగుణం గా విస్తృత ఏర్పాట్లు చేయాలని కమిషనర్ అన్నారు.

**వెయ్యి స్థంభాల ఆలయం లో పరిశీలన....** హన్మకొం డ లోని ప్రసిద్ధ వెయ్యి స్థంభాల ఆలయం లో కమిషనర్ కుడా బల్దియా అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి ఈనెల 21 న ఆలయం లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల కు చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులతో చర్చించిన కమిషనర్ తగు సూచనలు చేస్తూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి నీటి వసతి తో పాటు సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి బల్దియా కుడా ఈ ఈ లు రవి కుమార్ భీమ్ రావు డి ఈ లు సారంగం సతీష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ ఏ ఈ లు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎన్.డి.పి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

● కమిషనర్ ఆర్.వి కర్ణన్




**హైదరాబాద్, సెప్టెంబర్ 16,( సమయం న్యూస్).:** గ్రేటర్ హైదరాబాద్పరిధిలో చేపడుతున్న రూ 585 కోట్ల అంచనా వ్యయం తో ఎస్.ఎన్.డి.పి ద్వారా చేపడుతున్న పనుల్లోవేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులనుఆదేశించారు.మంగళవారం సాయంత్రం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్లో కమిషనర్ ఆర్ వి కర్ణన్ నగరంలోని అన్ని జోన్లలో చేపడుతున్న ఎస్.ఎన్.డి.పి పనుల పై జోనల్ కమిషనర్ లు , ప్రాజెక్ట్స్ ఇంజనీర్ లు, ప్లానింగ్ , భూ సేకరణ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు.ఇంజనీరింగ్ అధికారులు పవర్పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒక్కో ప్రాజెక్ట్ పురోగతిని కమిషనర్ కు వివరించారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ప్రతిబంధకాలు, సవాళ్లు,పెండింగ్ పనులు, అందుకు గల కారణాలను తెలిపారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల వేగంగా పూర్తికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రాజెక్ట్ ల పూర్తికి నిధుల కొరత లేదన్నారు.యుటిలిటీ షిఫ్టింగ్, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వాచ్ సిటీ కింద చేపడుతున్న పనులనుసాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు.సమావేశంలో జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి , బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, హేమంత్ కేశవ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, రవి కిరణ్, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ జోతిర్మయి(ఎస్.ఎన్.డి.పి, లేక్స్),హెచీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, ప్రత్యేక ఉప కలెక్టర్ రాములు నాయక్, ఎస్.ఈ, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే

● కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, సెప్టెంబర్ 16 ( సమయం న్యూస్).** ఎస్ఐఆర్-2026 లో భాగంగా చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా. సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్ లతో ఎస్ఐఆర్ అమలు ఏర్పాట్ల సమీక్ష జరిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు అందిన మీదట ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. 2002 ఓటరు జాబితా, 2025 ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఈ.సీ.ఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మెప్మా పీడీ రాజేందర్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఏ.ఈ.ఆర్.ఓ లు, కలెక్టరేట్ లోని సంబంధిత విభాగాల పర్యవేక్షకులు, సుపర్వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# ఏర్పుమల్ల పాఠశాలలో వనమహోత్సవం-"ఏక్ పేడ్-మాకే నామ్"



**బొంరస్ పేట మండలం, సెప్టెంబర్,16-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొంరస్ పేట మండలం లోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కలిసి మొక్కలు నాటారు. "ఏక్ పేడ్ – మాకే నామ్" భాగంగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల పేరు మీద ఒక మొక్కను నాటాలని వారు పిలుపునిచ్చారు. మొక్కల సంరక్షణకు విద్యార్థులు ప్రాధాన్యం ఇవ్వాలని వారు పేర్కొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరాములు గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంటిదగ్గర ఒక చెట్టుని నాటడానికి పూనుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, మాజీ సర్పంచ్ అంజలి రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు స్వస్త్ వారి స్వశక్తి పరివార వర్చువల్ గా ప్రధాన మంత్రి ప్రారంభం.

● లష్కర్ సింగారం ( సమ్మయ్య నగర్ ) పట్టణ ఆరోగ్య కేంద్రం.

**హన్మకొండ సెప్టెంబర్16( సమయం న్యూస్). :** తేదీ 17. 9.2025 న ఉదయం 11.45 గంటలకు పట్టణ ఆరోగ్య సికేంద్రం లష్కర్ సింగారం ( సమ్మయ్య నగర్) లో 'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ 'కార్యక్రమమును ప్రారంభించడం జరుగుతున్నది. జాతీయస్థాయిలో గౌరవ ప్రధానమంత్రి వర్యులు ఈ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభిస్తారు. గౌరవ స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమమును జిల్లా స్థాయిలో ప్రారంభించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమాన్ని తప్పకుండా కవర్ చేయగలరని మనవి.